18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు : 15

## ఆలయాలపై దాడులతో
# వికృతానందం

▶▶ ప్రజలను రెచ్చగొట్టి మత కల్లోలాలు సృష్టించే కుట్ర ▶▶ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 23): కొంతమంది దుండగులు ఆలయాలపై దాడులు చేసి వికృతానందం పొందుతున్నారని, వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. శనివారం ఫరూఖ్‌నగర్‌లోని బసవన్న ఆలయాన్ని ఆమె సందర్శించారు.

ఆలయంలో రెండు రోజుల క్రితం శివలింగాన్ని మాయం చేసి, విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటన విషయంలో ఆమె తీవ్రంగా స్పం దించారు. స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆలయ పరి సరాలను పరిశీలించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో

## లగచర్లలో ఏర్పాటు చేసేది
# ఫార్మాసిటీ కాదు... ఇండస్ట్రియల్ కారిడార్

- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం - లగచర్ల ఘటనపై సీఎంకు వినతి పత్రం అందజేసిన వామపక్ష నేతలు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23): కొడంగల్ నియో జకవర్గంలో ఏర్పాటు చేయ బోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తు న్నామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మిగతా 3లో

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుటుంబ సర్వే

▶▶ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కుటుంబ సర్వే ▶▶ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్యుమారేటర్ కు పూర్తి సమాచారాన్ని ఇచ్చి ఫారం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు మంచిగా సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో 86 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వే వల్ల విద్య, వివిధ కులాల ఆర్థిక పరిస్థితులను సేకరించడం వల్ల ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో డాటా ఎంట్రీని చేపట్టినట్లు అలాగే మునిసిపాలిటీలలో డాటా ఎంట్రీ ని చేసేందుకు 176 కంప్యూటర్లను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. సభాపతి తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడల కోసం
# 370 కోట్ల రూపాయలు కేటాయింపు

రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(నవంబర్ 23) : విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి జిల్లా 68వ మహిళ అండర్ 19 కబడ్డీ 2024-25 పోటీ లను మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి స్వార్థం కోసమే
# లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు

- తమ అల్లుని కోసమే ఫార్మా కంపెనీ
- రైతులు మొర పెట్టుకుంటున్నా కనికరించని ప్రభుత్వం
- లగచెర్లలో జరుగుతున్న ఘోరమైన దుస్థితి ఎక్కడా లేదు
- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతాం
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత శుభప్రద్ పటేల్ వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 23): వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచెర్ల గ్రామ ప్రాంతంలో ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ఫార్మా కంపెనీ ఏర్పాటు తో రైతుల తోపాటు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ కంపెనీ మూలంగా విపరీతమైన కాలుష్యం ఏర్పడి ప్రజల జీవనవిధానం అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత,మరియు బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ రైతాంగం కు తీవ్ర అన్యాయం జరిగే ఫార్మా కంపెనీ ఏర్పాటు ను రద్దు చేసుకోవాలని ఆయన అన్నారు. మిగతా 3లో

# ఆటంకాలను అధిగమిస్తూ... ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలి

▶▶ మోడల్ స్కూల్ విద్యర్థులతో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి
▶▶ బొంగులూరులోని టిఎస్ మోడల్ స్కూల్ (హాస్టల్)ను ఆకస్మిక తనిఖీ
▶▶ విద్యార్థినులతో కలిసి భోజనం, తాగునీటి వసతి గురించి ఆరా
▶▶ అన్ని వసతులు సక్రమంగా కల్పించాలని సిబ్బందికి ఆదేశం






రంగా రెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23) : ఎన్ని ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఆయన ఇబ్రాహింపట్నం నియోజకవర్గం పరిధిలోని బొంగులూరు టిఎస్ మోడల్ స్కూల్ (హాస్టల్) ను ఆకస్మికంగా తనిఖీ చేసారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మోడల్ స్కూల్ పాఠశాలను (హాస్టల్) సందర్శించి అక్కడి పరిసరాలను, వంటశాలను, డైనింగ్ హాల్ ను, మరుగుదొడ్లను, పిల్లల చదువుతున్న విధానాన్ని, అందిస్తున్న కూరగాయలను, రోజు వారి మెనును పరిశీలించారు.

ఇంటర్ విద్యార్థినులతో స్వయంగా మాట్లాడుతూ... వారికి అందుతున్న సదుపాయాల గురించి, కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు, సబ్జెక్టులు మీ అందరికి అర్ధమవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరంతా కష్టపడి చదివితే ఉత్తీర్ణతను సాధించడం కష్టమేమి కాదని, మళ్ళీ మళ్ళీ మంచి వసతులతో కూడిన హాస్టల్ అవకాశం రాదని, అందుకే బాగా చదివి, చదువును కష్టంగా బావించకుండా ఇష్టంగా చేసుకోని చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. మిగతా 2లో

# అంధత్వ నివారణే లక్ష్యంగా ఐక్యతా ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యశిబిరం

## – ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23):కల్వకుర్తి నియోజకవర్గంలో అంధత్వాన్ని సంపూర్ణంగా నివారించడమే లక్ష్యంగా ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. దృష్టిలోపంతో ఇబ్బందులు పడుతున్న వేలాది మంది పేదలకు మేలు చేకూర్చుతున్నందుకు ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్‌లో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారిచేఈనెల 19న ప్రారంభ మైన ఉచిత కంటివైద్య శిబిరం శనివారం 5వ రోజుకు చేరింది. ఈ శిబిరాన్ని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులుపోలీస్ చంద్రశేఖర్‌తో కలిసి ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా పరీక్షల కొరకు వచ్చిన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో సుంకిరెడ్డి శిబిరంలో అందుతున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు గత యేడాది ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్.ఐ అర్హతా పరీక్షలకు 50మంది యువతీ యువకులకు ఇచ్చిన కోచింగ్‌తో 10మంది అభ్యర్థులు ప్రభుత్వాలు సాధించినందుకుగాను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతలో స్కిల్స్ పెంచి, శిక్షణ ఇచ్చిన 10మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అనందంగా వుందన్నారు. రాబోవు రోజుల్లో టాస్క్ ద్వారా వేలాది మంది యువతకు వృత్తి నైపుణ్యతతో కూడిన శిక్షణ, ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 5వ రోజు కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరాగా కంటి శుక్లాల ఆపరేషన్లు అవసరమైన 30మందికి కంటివైద్య నిపుణులు ఆపరేషన్లు చేశారు. ఈ నెల 27వరకు విడతలవారిగా ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా సుంకిరెడ్డి తెలిపారు. అదేవిధంగా కంటిపరీక్షలు ఈనెల 25తో ముగుస్తాయన్నారు. నియోజకవర్గంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నానని, నియోజకవర్గ మారుమూల గ్రామాలప్రతి నిరుపేద కుటుంబానికి మా ఐక్యత ఫౌండేషన్, ఉచిత కంటి వైద్య సేవలను అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో వైద్యంతో పాటు నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించి, కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య, వైద్య, ఉపాధి రంగాలలో సేవలు అందించేవిధంగా ఐక్యతా ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, జైపాల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, రమేష్‌నాయక్, ఖాదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పులికంటి మైసయ్య, మల్లేష్ నాయక్, కొండల్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, ఇమ్రాన్, కొండల్‌యాదవ్, మల్లయ్య, రఘు, శేఖర్, యాదయ్య, శ్రీను, నరేష్, మహేష్, కాకి శివ, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధికుక్కల బెడదను తగ్గించేందుకు బ్లూక్రాస్‌ను సందర్శించిన బీజేఎంసీ అధికారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 23) : వీధికుక్కల బెడదను నివారించేందుకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు జూబ్లీహిల్స్ బ్లూక్రాస్ సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లూక్రాస్ సంస్థ ఫౌండర్, చైర్మెన్ అమల అక్కినేని కుక్కల స్టిరిలైజేషన్,గ్రూమింగ్ విధానాన్ని అధికారులకు వివరించారు.



# ఆటంకాలను అధిగమిస్తూ... ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలి



**మొదటిపేజీ తరువాయి...** హాస్టల్ లోని త్రాగునీరు, మౌళిక అవసరాలకు కావాల్సిన నీరు వంటివి హాస్టల్ లోని అధికారులను అడిగి తెలసుకున్నారు. విద్యార్థినీలతో మాట్లాడుతూ... రోజు వారిగా లక్ష్యం నేరవేరడానికి తాను ప్రత్యేకంగా కష్టపడి షెడ్యూల్ ఏర్పాటు చేసుకోని సరైన పద్ధతులో చదువుతు ముందుకు పోవాలని తెలిపారు. 13 ఏళ్ళ వయసు నుండి 25 ఏళ్ళ వయసులో పిల్లలకు వారీ జీవితాలను తీర్చిదిద్దుకోవాడానికి ఇదే మొదటి మెట్టు అని తెలిపారు. చుదువుకునే సందర్భంలో లక్ష్యం నెరవేర్చుకోనే ప్రయత్నంలో అనేక ఆటంకాలు ఎదురవుతుంటాయని, వాటిని ఎదుర్కొంటు ఉన్నత లక్ష్యానికి చేరుకునేలా ప్రయత్నం చేయాలన్నారు.

నేటి సమాజంలో టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో విద్యార్థులు టెక్నాలజీని విద్యాపరంగా కాకుండా సామాజిక మాధ్యమాల్లలో ఫెస్ బుక్, షేర్ చాట్, ఇన్ స్ట్రాగ్రాం వంటి వాటికి బానిసలు అవుతున్నారు. వాటిని ఎట్టి పరిస్థితులో లక్ష్యానికి అడ్డం కాకుండా చూసుకోవాలని తెలిపారు.విద్యార్థినీలు హాస్టల్ లో కావాల్సిన వసతుల గురించి అడగడంతో వారీ సమస్యలను పరిష్కరించడానికి ప్రణాళికతో అధికారులు తన వద్దకు తీసుకు రావాలని అన్నారు. అంతే కాకుండా హాస్టల్ లో దోమల బెడద లేకుండా ఉండటానికి మెష్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినీలతో భోజనం చేస్తూ, వారికి విద్యా విదానంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి కావల్సిన సలహాలు సూచనలు అందించారు. రోజు వారిగా వారికి అందుతున్న కూరగాయలు, కీరాణ సరుకులు, బియ్యం నిల్వ ఉంచే స్టోర్ రూంను ప్రత్యేకంగా పరిశీలించారు. నీల్వ ఉంచే ప్రక్రియలో వాటికి ఉండాల్సిన కనీస వసతులు కూరగాయల బాక్స్ లు. కిరాణా సామాన్లు నిల్వ చేయడానికి కావాల్సిన డబ్బాలను కూడా ఏర్పాటు చేసుకోని మంచి క్వాలిటీ తో కూడిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు.కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, ఇబ్రహీంపట్నం యం.ఆర్.ఓ సునిత, సంబంధింత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడల కోసం

# 370 కోట్ల రూపాయలు కేటాయింపు



**మొదటిపేజీ తరువాయి...** ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుండి విద్యార్థినిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం 370 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా విద్యతో పాటు క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల నుంచి అంతర్జాతీయ పోటీలలో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో క్రీడలు ఆడేందుకు స్టేడియం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, ఎస్ జి ఎఫ్ స్టేట్ సెక్రటరీ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా డి ఐ ఈ ఓ యెంఖ్య నాయక్, రంగారెడ్డి జిల్లా ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బీక్య నాయక్, టోర్నమెంట్ కన్వీనర్ వి. శ్రీనివాస్ నాయక్, జయత్ రామ్ నాయక్,టీపీసీసీ సెక్రటరీ కొత్తకుర్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, కౌన్సిలర్లు నారని కవిత శేఖర్ గౌడ్, కంబాల పల్లి ధనరాజ్,నాయకులు మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలపై దాడులతో వికృతానందం



**మొదటిపేజీ తరువాయి...** ఆలయంలో జరిగిన సంఘటన విషయంలో పోలీసులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడ్డ వ్యక్తులను గుర్తించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని, ఇది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను రెచ్చగొట్టి మత కల్లోలాలను సృష్టించేందుకే ఇలాంటి కార్యక్రమాలకు తెరలేపుతున్నారని అన్నారు. గతంలో జరిగిన సంఘటనల విషయంలో ప్రభుత్వం సరైన రీతిలో స్పందించి ఉంటే ఆలయాలపై దాడులు పునరావృతం అయ్యేవి కావన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హిందు ఆలయాలపై జరిగిన దాడులపై స్పందించాలని, ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అరాచక శక్తులకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఫరూఖ్‌నగర్ బసవన్న ఆలయంలో కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా కొందరు విగ్రహాలను ధ్వంసం చేసి శివలింగాన్ని ఎత్తుకెళ్లారని అన్నారు. పోలీసులు ఈ విషయంలో నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, చెట్ల వెంకటేష్, ఆకుల ప్రదీప్, మల్చలం మురళీ, కమ్మరి భూపాల చారి, శివానంద స్వామీజీ, వీహెచ్‌పి, భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి స్వార్థం కోసమే లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి...

ఫార్మా కంపెనీ ఏర్పాటు ఐతే రైతులకు చెందిన బంగారం లాంటి భూములు పోతాయని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వార్థం కోసం తన అల్లునికి సంబంధించిన కంపెనీ కి భూములు ఇవ్వడం కోసం రైతుల నుంచి బలవంతనంగా లాకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు.ఫార్మా కంపెనీ ఏర్పాటు ను ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తారని,ఆ కంపెనీ లు రాకుండా అందరూ అడ్డుపడుతుండగా ఏమి పట్టించుకోకుండా తమ అల్లునికి మేలు చేయడం కోసం ఫార్మా కంపెనీ ఏర్పాటు కు శ్రీకారం చుట్టడం విచారకరమని ఆయన అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముంచర్ల లో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం పద్నాలుగు వేళా ఎకరాలను అందరి ఆమోదంతో స్వీకరించడం జరిగిందని,హైద్రాబాద్ చుట్టూ ఉన్న ఫార్మా కంపెనీ లను అక్కడ తరలించడానికి నిర్ణయించారని ఆయన గుర్తుచేశారు. అక్కడ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయకుండా రిలీస్టేట్ వ్యాపారం చేయడం కోసం ముఖ్యమంత్రి పూనుకోవడం ఏమిటని ఆయన అన్నారూ.లఘుచెర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మొదటి నుంచి రైతులు, ప్రజలు ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని,చివరగా పబ్లిక్ హియరింగ్ రోజు తాము ఇక చేసేదేమీ లేక అధికారులను నిలదీసారని,దింతో అధికారులపై దాడులు చేసారని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేసారని ఆయన అన్నారు. ఒక సంఘటనకు సంబంధించి మూడు కేసులు పెట్టడం ఏమిటని ఆయన నిలదీశారు. ఈ సంఘటనలో అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్నప్పటికిని కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తోపాటు మరి కొందరిని అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఆయన అన్నారు. లఘుచెర్లలో ఎక్కడో పాకిస్తాన్‌లో లేదని, ఆ గ్రామాన్ని సందర్శించడానికి వెళ్తున్న వారిని ముందుగానే పోలిసులు అడ్డుకుంటున్నారని, అదే సీఎం సోదరుడైన తిరుపతి రెడ్డి మూడు వందల మందితో ఆ గ్రామాన్ని సందర్శించి ప్రజలను భయాందోళనకు గురి చేసారని ఆయన అన్నారు.

కొన్ని రోజుల క్రితం కొన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సేవలని బంద్ చేసారని, ఇది మరీ మూర్ఖత్వం అని గతంలో జమ్మూకాశ్మీర్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశరని వార్తలు విన్నాం కానీ, ఇక్కడ మరి సీఎం రేవంత్ రెడ్డి నిజరూపంలో చూయించారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనంతో రైతులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు రైతు బంధు రాలేదని, రుణమాఫీ కూడా అరకొరగా నే ఇచ్చారని ఆయన అన్నారు.

జూన్‌లో వేయవలసిన రైతుబంధు ఇప్పటి వరకు రాలేదని,ఇదేమి ప్రభుత్వం అని ఆయన ఎద్దేవాచేశారు. తాండూరు,వికారాబాద్ రోడ్ల పరిస్థితి అధ్వనంగా ఉన్నదని ఎక్కడ చూసినా పెద్దపెద్ద గుంతలు పడ్డ రోడ్లు దర్శనం ఇస్తున్నాయని, అధికారంలో ఉన్న పాలకులు ఏమి చేస్తున్నారని శుభప్రద్ పటేల్ ప్రశ్నించారు. లగచెర్లలో రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తూ వారికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## లగచర్లలో ఏర్పాటు చేసేది

## ఫార్మాసిటీ కాదు... ఇండస్ట్రియల్ కారిడాం

మొదటిపేజీ తరువాయి...

నియో జకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం గా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్టు చెప్పారు.కొడంగల్ నియోజక వర్గం లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యు), ఆర్ఎస్పీ, సీపీఐ (ఎంఎల్ – లిబరేషన్) తదితర పార్టీల నాయకుల ప్రతినిధి బృందం సీఎంను సచివాలయంలో కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదన్న విషయాన్ని గుర్తుచేశారు.కొడంగల్ ఎమ్మెల్యే గా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని చెప్పారు.సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేయడమే తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదని చెప్పారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు.భూ సేకరణ విషయంలో పరిహారం పెంచా లన్న అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి,ఇతర నాయకులు సీఎం గారిని కలిసిన వారిలో ఉన్నారు.

## తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింహులు మృతి పట్ల దత్తాత్రేయ సంతాపన



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): వికారాబాద్ జిల్లా తాండూర్ మునిసిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింహులు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారు తనకు అత్యంత సన్నిహితులని, వారి సేవా భావన, నమ్రత, వినయం కలిగిన నాయకులని, తాండూర్ పట్టణం అభివృద్ధికోసం అనేక పథకాలు చేపట్టారని వారి సేవలను కొనియాడారు. నాగారం నర్సింహులు జాతీయ భావాన్ని, దేశ భక్తిని నమ్ముకొని, దానికోసమే నిరంతరం కృషిచేశారని, బలహీన వర్గాల నుంచి వచ్చి రాజకీయంలో ఎదగడం, ప్రజాసేవ అందించి మంచినాయకునిగా పెరుగడించడం గొప్ప విషయమని దత్తాత్రేయ అన్నారు. నాగారం నర్సింహులు మరణం వల్ల వికారాబాద్ జిల్లా ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని, వారి మృతి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీరని లోటు అని, వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాయాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయగారు పేర్కొన్నారు.

## రాష్ట్ర సాంస్కృతిక చైర్మెన్ వెన్నెల గద్దర్‌ను సన్మానించిన మారేపల్లి సుధాకర్, కుండ భానుచందర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23) :తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ గా నియమితులైన డాక్టర్ జీవి వెన్నెలగద్దర్‌ను కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మారేపల్లి సుధాకర్, కుండ భానుచందర్ లు మాట్లాడు తూ ఈ నెల 25న తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్‌గా బాధ్యతలను చేపట్టే కార్యక్రమానికి గద్దర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు డాక్టర్ ప్రభాకర్, బొమ్మల మైసయ్యలు పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా ఎన్నికైన మహేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కీసర మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ శర్మ, సీనియర్ నాయకులు జైయరాం, శ్రీధర్ రెడ్డి. రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు, వేద పండితులు పాల్గొన్నారు.... కీసర,మేజర్ న్యూస్:

# ఎమ్మెల్యే ఆలస్యం... లబ్ధిదారుల నిరుత్సాహం



ఎమ్మెల్యే రాక కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు



కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 23): మండలంలో ఎమ్మెల్యే పర్యటిస్తున్నారంటే ఎక్కడైనా కార్యకర్తలు హంగామా చేస్తూ కార్యకర్తలను పోగుచేసుకుని కార్యక్రమానికి ఏర్పాటు చేస్తూ ఉంటారు. కానీ పరిగి నియోజకవర్గంలో మాత్రం ఎమ్మెల్యే కార్యక్రమాలు చర్చనీయంగా కొనసాగుతున్నాయి. చెప్పిన సమయానికి ఎమ్మెల్యే రాకపోవడం ఏ కార్యక్రమం ఏర్పాటు చేయాలన్న ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే పరిస్థితి కుల్కచర్ల మండలంలో ఏర్పడింది. వివరాల్లోకి వెళ్తే కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి 3గంటలకు బీటీ రోడ్ ప్రారంభోత్సవం, 3గంటల 30 నిమిషాలకు రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వాల్సి ఉండగా లబ్ధిదారులు మధ్యాహ్నం 1గంటల నుండే రైతు వేదికకు చేరుకొని ఎమ్మెల్యే కోసం వేచి చూస్తున్నారు. అటు బొంరెడ్డిపల్లిలో బీటీ రోడ్డు ప్రారంభోత్సవానికి నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కానీ ఎమ్మెల్యే సమయానికి రాకపోవడంతో పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు నిరుత్సాహానికి గురయ్యారు. ఏకంగా ఎమ్మెల్యే 7గంటలకు బీటీ రోడ్ ప్రారంభించి 7గంటల 45 నిమిషాలకు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన లబ్ధిదారులు విస్మయానికి గురవుతూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- మండల కేంద్రంలో పోలింగ్ బూతుల పరిశీలన
- మండలంలో ఆర్డీవో వాసుచంద్ర సుడిగాలి పర్యటన



తాహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో



వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23): రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో వాస్తు చంద్ర అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలను అడిగి తెలుసుకొని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు నిర్వహించాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు సమకూర్చాలని చెప్పారు. అనంతరం బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్ ను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి ఎప్పటికప్పుడు హాజరు నమోదు ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఇండోర్ స్టేడియంలో వంటలు నిర్వహించకుండా పాఠశాలకు కేటాయించిన వంటశాలలో మాత్రమే భోజనాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్, మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీవో శైలజారెడ్డి



## ఎస్సీ హస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు23): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శైలజారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం గ్రామ పంచాయితిలోని బాలుర పాఠశాల పరిశుద్ధ కార్యక్రమాన్ని వీక్షించారు.అనంతరం ప్రాథామిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనంను , ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. మోడల్ స్కూల్లో డేటా ఎంట్రీన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు సరైన మోనును పాటిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలసుకున్నారు.వసతి గృహంలో ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఎంపీడీవో సూచించారు.విద్యార్థులకు సరైన క్రమశిక్షణతో పాటు, వసతుల కల్పనలో హాస్టల్ అధికారి చూపుతూన్న చొరువపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఏపీఓ పరిమళ,ఏఎస్ఓ విజయ, పంచాయితి కార్యదర్శి సుజాత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీదే అధికారం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23)ః తెలంగాణ రాష్ట్రంలో 2028లో జరిగే ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలు సాధించి అధికారం చేపట్టడం ఖాయమని బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం చేవెళ్లలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క

## –మహారాష్ట్రలో బీజేపీ గెలుపుతో చేవెళ్లలో సంబరాలు

నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాశ్, చేవెళ్ల బీజేపీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మహారాష్ట్రలో బీజేపీ అధికారం చేపట్టడంతో బీజేపీ ఖాతాలోకి మరో రాష్ట్రం చేరిందన్నారు. 2028ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశానిక మోడీయే శ్రీరామరక్ష అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బీఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు సామ మాణిక్యరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్, రాములు, వరంగల్ ఆశోక్‌రెడ్డి, చేగురి ప్రవీణ్‌రెడ్డి, పత్తి సత్యనారాయణ, బీర్ల సురేష్, బండారి శేఖర్‌రెడ్డి, ఆశోక్, జయసింహరెడ్డి, నవీన్, వెంకటేశ్, కృష్ణ, మనోహర్ తదితరులు ఉన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంచాలి, కొత్తవి మంజూరి చేయాలి

## చలో హైదరాబాద్ జయప్రదం చేయండి - దంతుక రాములు



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 23): పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరి చేసి, వికలాంగుల పెన్షన్ 6000 పెంచాలని ఎన్ పి ఆర్ డి (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ) జిల్లా ఉపాధ్యక్షులు దంతు క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధి లోని నానక్ నగర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శికి గ్రామ వృద్దులు, వికలాంగులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో రాములు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక వికలాంగుల పెన్షన్ రెట్టింపు చేస్తానని మాయ మాటలు చెప్పి వికలాంగుల ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గద్దెనెక్కి ఏడాది దగ్గరకు వస్తున్నా పెన్షన్ల పెంపు పై మౌనం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్ ఊసే ఎత్తడం లేదని, ఎంతో మంది అర్హులు, వికలాంగులు, వితంతువులు, వృద్దులు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే పెన్షన్ పై మౌనం వీడి, వాగ్దానం చేసిన విధంగా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నవంబర్ 20 నుంచి దశల వారీగా ఉద్యమాలు ప్రారంభించామని, డిసెంబర్ 9 వరకు ఉద్యమాలు చేస్తామని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాలు ఉధృతం అవుతాయాని హెచ్చరించారు. డిసెంబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించ తలపెట్టామని, వికలాంగులు, వృద్దులు, వితంతువులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్ కోసం 24.85 లక్షల మంది ఎదురు చూస్తున్నారని తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని, వికలాంగుల ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక చట్టాలు చేసి, వారి భవిష్యత్ భరోసా కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్ పి ఆర్ డి గ్రామ శాఖ అధ్యక్షులు తాంద్ర జంగయ్య,శ్రీను, చెన్నయ్య, భాస్కర్,నర్సింహా, యాదయ్య,పార రాములు,యాదమ్మ,అలివేలు, సుగుణమ్మ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు పరిశీలన..




మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 23)ః మణికొండ మున్సిపల్‌లోని వట్టినాగులపల్లి డంపింగ్ యార్డులోని సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు జాయింట్ డైరెక్టర్ సంధ్య, సిడో హేమలత, పిఎమ్‌యు టీమ్ ఫణి, శంశాబాద్, షాద్‌నగర్, శంకర్‌పల్లి, అమంగల్, బడంగ్‌పేట, ఇబ్రహీంపట్నం, తుర్కయాంజల్ మరి యు పెద్ద అంబర్‌పేట కమిషనర్లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పనులను గూర్తి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ పరదీప్ కుమార్, డిప్యూటి ఈఈ శివసాయి, ఎఈఈ సంజయ్, ఎన్విరాన్‌మెంట ల్ ఇంజనీర్ సంపత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 23): భారీ వర్షాలతో వాగులో కొట్టుకపోయి మరణించిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బాచుపల్లి గ్రామానికి చెందిన పగడాల రాఘవేందర్ గత నాలుగు సంవత్సరాల క్రితం అకాల వర్షాలతో అబ్దుల్లాపూర్ మెట్ సమీపంలో వాగు దాటుతుండగా వరద ప్రవాహంలో కొట్టుపోయి ప్రాణాలు విడిచాడు. గతంలో ప్రభుత్వం నష్టపరిహారం కింద 4 లక్షలు ప్రకటించి సాంక్షన్ చేసిన డబ్బులు బాధిత కుటుంబానికి అంద లేదని, ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న కుమారున్ని కోల్పోయి తల్లిదండ్రులు కూలీపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని శనివారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో సబితారెడ్డి దృష్టికి తాజీ మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ తీసుకెళ్ళడంతో ఎమ్మెల్యే స్పందించి డీఆర్‌వోకు ఫోన్ చేసి రాఘవేందర్ కుటుంబానికి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తామస్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన తప్పనిసని పాటించాలి

## డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ విజయలక్ష్మీ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 23) : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు సమయపాలన తప్పనిసరి పాటించాలని డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓవిజయలక్ష్మి హెచ్చరించారు. శనివారం కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమే మాట్లాడుతూ... ఆస్పత్రికి వచ్చే రోగులతో ప్రేమ పూర్వకంగా, సబ్యతగా నడుచుకోవాలని వివరించారు. సమయ పాలన పాటించకపోతే కఠిన చర్యల తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ అమృత జోసెఫ్, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాస,రాఘువులు,అన్వర్, సూపర్‌వైజర్, ఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బీజేఎంపీ ప్రభుత్వ పాఠశాలల్లో సానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్

### – కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శానిటేషన్ డ్రైవ్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్ చంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు కార్పోరేషన్ పరిధిలోని 2 వ డివిజన్ గంధంగూడలోని ప్రాథమిక పాఠశాల, 14 వ డివిజన్ ఇందిరరెడ్డినగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, 16 వ డివిజన్లలో లక్ష్మినగర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశుభ్రత, నిల్వ ఉన్న స్టాగ్నెట్ వాటర్, మంచినీటి సరఫరా ఏర్పాట్లు, రిపేర్లు, పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేలా చూస్తున్నామన్నారు. విద్యార్థుల్లో సైతం పారిశుధ్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పారిశుద్ధ్యం పట్ల అవగాహన పెంచుకోవడం వల్ల తమ పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యం హియరింగ్ క్లినిక్ సీజ్

- అక్రమ వైద్యచర్యలపై కఠిన చర్యలు
- జిల్లా వైద్యాధికారి డాక్టర్. టి. రఘు నాథ స్వామి హెచ్చరిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23):మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నాగోలు ప్రాంతంలో అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహించి, సరైన అర్హతలేమి లేకుండా వైద్య సేవలు అందిస్తున్న సత్యం హియరింగ్ క్లినిక్‌ను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి సీజ్ చేశారు. హన్మిరెడ్డి అనే వ్యక్తి మెడిసిన్ చదువుతూనే హియరింగ్ క్లినిక్ ప్రారంభించి, యాంటీబయాటిక్స్ మందులు ఇవ్వడం, శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని గుర్తించారు. ఈ విషయంపై ఆకస్మిక తనిఖీల్లో నిజం తెలియడంతో క్లినిక్‌ను మూసివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ వైద్యచర్యలు ఎక్కడ నిర్వహించినా నిబంధనల ఉల్లంఘనకు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: సత్యవతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ జిల్లా




సత్యం హియరింగ్ క్లినిక్ ను సీజ్ చేస్తున్న డిఎం హెచ్వో డా.టి.రఘు నాథ స్వామి

ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్: గీత ప్రసాద్, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సార్వత్రిక వైద్య చట్టాలను ఉల్లంఘించి ప్రజల ఆరోగ్యాన్ని అపాయంలో పెట్టేవారిపై కఠిన చర్యలు తప్పవని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పష్టం చేశారు.

# సీసీ కెమెరాలు - నేర నివారణకు శస్త్రాయుధాలు

### ఏసీపీ రాములు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం నేరాలను నివారించడంలో కీలకంగా ఉంటుందని పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు పేర్కొన్నారు. శామీర్ పేటలోని శ్రీ రామాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాములు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ వాడినట్లు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇవి ఇప్పుడు తక్కువ ధరల్లో అందుబాటులో ఉన్నాయి. సీసీ కెమెరాల వల్ల నేరాలను గుర్తించడంలో, కేసులను వేగంగా చేదించడంలో అవి అమూల్యమైన శస్త్రాయుధాలుగా పనిచేస్తాయి, అని అన్నారు. సీసీ కెమెరాలు చోరీలు, రోడ్డు ప్రమాదాలు వంటి సంఘటనలను నమోదు చేసి, నేరస్తులను శిక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. గ్రామాల్లో బస్తీ మొత్తం కవర్ అయ్యేలా గ్రూపులుగా ఏర్పడి, సమన్వయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట ఎస్ఐలు హారిక, దశరథ్, కట్టమైసమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ అశోక్,



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న పెట్ బషీర బాద్ ఏసిపి రాములు

గ్రామస్థులు పాల్గొన్నారు. సీసీ కెమెరాల ద్వారా భద్రతను మరింత మెరుగుపరిచే ప్రయత్నం ప్రతి గ్రామంలో చేపట్టాలని ఏసీపీ రాములు పిలుపునిచ్చారు.

# "ప్రజా పాలన కళాయాత్ర"తో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" లో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు "ప్రజా పాలన కళాయాత్ర" నిర్వహించాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో శామీర్పేట్ మండలంలోని తూముకుంట మున్సిపాలిటీ, శామీర్పేట్, బాబాగూడ, బొమ్మరాసిపేట పరిసర ప్రాంతాలు మరియు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్, బౌరంపేట్, శంభీపూర్ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే. సత్యనారాయణ, మేనేజర్ సునంద, రాంచందర్, రవీందర్ రెడ్డి,డిఇ గంగాధర్ పెంటేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందాలు ప్రదర్శించిన పాటలు మరియు కళా ప్రదర్శనలు ప్రజల దృష్టిని ఆకర్షించడంతోపాటు, ప్రభుత్వ



ప్రజా పాలన యాత్రలో మాట్లాడుతున్న కళాకారులు

పథకాలపై అవగాహన కల్పించాయి. ప్రజా పాలన కళాయాత్ర ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకి చేరువ అయ్యాయి.

## కుల్కచర్లలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః కేరళ వాయునాడులో ఎంపీగా 4లక్షల పై చిలుకు మెజార్టీతో ప్రియాంక గాంధీ గెలుపు పట్ల కుల్కచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు టపాసులు పేలుస్తూ ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో కేంద్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మండల నాయకులు వెంకటయ్య గౌడ్, రామచంద్రనాయక్, భరత్ రెడ్డి, మొగులయ్య, విష్ణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు ఘనంగా సన్మానం

### పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః తిరుమల తిరుపతి దేవస్థానంకు నూతనంగా నియమింపబడ్డ చైర్మన్ బిఆర్ నాయుడును పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ హైదరాబాద్‌లో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవేం దర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ తిరుమ ల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ శ్రీనివాస్, కుమ్మరి బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ హాస్టల్ నిర్వహణలో

# బాధ్యతను మరవొద్దు

- అదనపు కలెక్టర్ విజ్ఞప్తి



మేడ్చల్ జిల్లా, ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శనివారం కీసర మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ వంటశాల, స్టోర్ రూమ్, భోజనశాలలను పరిశీలించారు. హాస్టల్ నిర్వహణ బాధ్యతలో నిర్లక్ష్యం తగదని,రెసిడెన్షియల్ హాస్టళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల అవసరాలు సకాలంలో తీర్చడంతో పాటు వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సరైన ఆహారం, శుభ్రత, మరియు అవసరమైన వసతులు కల్పించడం అధికారులు ప్రాథమిక బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. హాస్టల్ నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉన్న చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, కీసర మండల తహశీల్దార్ అశోక్ కుమార్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ విష్ణు, శివాలయంలో ప్రత్యేక పూజలు మరియు అన్నదానం



అన్నదానం నిర్వహించిన దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని పురాతన అక్కన్న, మాదన్నల కాలం నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ ప్రాంతానికి చెందిన సబ్బినేని వాసు-శిరీష దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం వితరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివార్ల దివ్య దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అన్నదానం చేసిన సబ్బినేని వాసు దంపతులను దేవాలయం కమిటీ ఘనంగా సత్కరించి, వారి దాతృత్వాన్ని ప్రశంసించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆ దంపతులు భక్తులందరి విశేషమైన అభినందనలు పొందారు.



# ఉపకార వేతనం.. భవితకు ఊతం

## ▶▶ నేడు ఎన్ఎంఎంఎస్ అర్హత పరీక్ష ▶▶ మండల వ్యాప్తంగా 75 మంది విద్యార్థులు హాజరు



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 23) : చదువుకోవాలనే తపన ఉన్నా ఆర్థిక స్థోమత లేక ఎంతో మంది విద్యార్థులు తమ చదువులను అర్ధాంతరంగా ఆపేసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ఊతం అందిస్తోంది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఏటా నవంబర్‌లో జాతీయ మాధ్యమిక ప్రతిభ ఉపకార వేతన పరీక్షలు నిర్వహిస్తోంది. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ఏటా రూ.12 వేలు చొప్పున తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం అందిస్తారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అర్హులు. నేడు ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలురు), బాలికల పాఠశాలతో పాటు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాలలో పరీక్ష జరగనుంది. మండల వ్యాప్తంగా 75 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరుకానున్నారు.

★ మార్కులు ఇలా...

ఇందులో మొత్తం 180 మార్కులు ఉంటాయి. పరీక్షలు రెండు విభాగాల్లో ఉంటాయి. మొదటిది (పార్టు-1) మానసిక సామర్థ్య పరీక్ష 90 ప్రశ్నలు 90 మార్కులు ఇందులో రీజనింగ్ ఎబిలిటీస్, సంఖ్యాశాస్త్రం, పదాల భిన్న పరీక్ష, నంబర్ అనాలజీ, అల్ఫాబెట్ అనాలజీ, కోడింగ్-డీకోడింగ్, లాజికల్ ప్రశ్నలు, వెన్ చిత్రాలు, మిర్రర్, వాటర్ మెసేజెస్ వంటి పలు ప్రశ్నలు ఉంటాయి. పార్టు-2 ఏడు, ఎనిమిది తరగతుల నుంచి 90 ప్రశ్నలు 90 మార్కులు ఉంటాయి. భౌతిక, రసాయన, జీవశాస్త్రం కలిపి 35 మార్కులు, గణితంలో 20 మార్కులు, సాంఘీక శాస్త్రంలో 35 మార్కులు. పరీక్ష ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో ఉంటాయి. మండలం నుండి 75 మంది పరీక్షలు రాయనున్నారు.

★ తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

పరీక్ష ఉదయం 9:30 నుంచి 12:30 వరకు ఉంటుంది. విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి. ఓఎంఆర్ పత్రంలో వివరాలు జాగ్రత్తగా నింపాలి. సమయం పూర్తి అయ్యే వరకు కేంద్రంలోనే ఉండాలి. సెల్‌ఫోన్, స్మార్ట్ వాచ్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లకూడదు. పరీక్ష అయిపోయిన తర్వాత ప్రశ్నపత్రం ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

### ఉన్నత చదువులకు బాసటగా

ఉపకార వేతనం మధ్య తరగతి, పేద కుటుంబాల విద్యార్థులకు ప్రయోజనం చేకూ రుతోంది. పెరిగిన ఖర్చుల దృష్ట్యా విద్యార్థుల అభ్యసన సామాగ్రికి ఉపకార వేతనం తోడ్పడుతుంది. భవిష్యత్‌లో పాల్గొనే పోటీ పరీక్షలో రాణించేందుకు దోహద పడ తాయి. విద్యార్థులను ఉపాధ్యాయులు సాధన చేయించారు.

– ఎం. రాందాస్, ఎంఈవో, మంచాల



# సొంత ఖర్చులతో కన్వెక్స్ మిర్రర్‌లను ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 23) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ డివిజన్‌లో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కౌన్సిలర్ ఉషారాణి తెలిపారు. అందులో భాగంగా కౌన్సిలర్ తన సొంత నిధులతో కన్వెక్స్ మిర్రర్‌లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. కన్వెక్స్ మిర్రర్‌ల వల్ల సులభతర, సురక్షిత ప్రయాణాన్ని అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. సమీప సమయంలో మరిన్ని క్లిష్టమైన జంక్షన్లలో వాహనదారులు అభ్యర్థన మేరకు ఇలాంటి అద్దాలను ఏర్పాటు చేస్తానని ఉషారాణి అన్నారు. ప్రమాదాల నివారణకు ఈ మిర్రర్‌లు ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, మహమ్మద సలీం, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ మసూద్, మహమ్మద్ కరీం, గణేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో శానిటేషన్ డ్రైవింగ్...




మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 23)ః మణికొండ మున్సిపల్‌లోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్‌లోని స్పెషల్ శానిటైజేషన్ డ్రైవింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ మున్సిపల్ సిబ్బందితో మణికొండ ప్రైమరి స్కూల్, హైస్కూల్, నెక్నాంపూర్ అంగన్‌వాడి స్కూల్, మణికొండ క్వార్టర్స్‌లోని ప్రైమరిస్కూల్ యందు పరిసరాల పరిశుభ్రత చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేందర్, శానిటైజేషన్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 23) : నార్సింగి మున్సిపాలిటీలో సానిటేషన్ ప్రక్రియను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శ నివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ సీడీఎంఏ ఆదేశాల మేరకు 12 మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త ప్రాసెసింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ రేఖ, జెడీ సంధ్య, మున్సిపల్ కమిషనర్ మోహన్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరామ్, 12 మంది మున్సిపల్ కమిషనర్లు, ఏఈలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 23) :స్వేరో ఫౌండర్ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు షాబాద్ మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన గురుకుల పాఠశాలల కార్యదర్శిగా ఉండి ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నతమైన విద్య అందించి ఉన్నతమైన శిఖరాలకు పంపించడం జరిగింది అదేవిధంగా ఎంతో మందిని ఇంజనీరింగ్ లను డాక్టర్లను మరియు విదేశాలకు పంపి విదేశాలలో ఎంతోమంది ఉద్యోగాలు చేస్తూ ఆర్థికంగా సామాజికంగా మరియు ఆయన ఎంతోమంది జీవితాలను సరిదిద్ది అదేవిధంగా మరియు ఆయన అడిషనల్ డీజీపీ నుండి డిజిపి గా అవకాశం వచ్చినప్పటికీ వీఆర్ఎస్ తీసుకొని ప్రజలలో ఎంతో మందికి చైతన్యంగా నిలవాలని చెప్పి ప్రజలకు న్యాయం జరగాలని ప్రజల కోసం ఎప్పుడు అందుబాటులో ఉండి ఆయన ఒక పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాలతో బ్లడ్ డొనేషన్లు అదేవిధంగా హాస్పిటల్లో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి బర్త్డే సెలబ్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ స్వేరో కర్రె శ్రీశైలం మరియు. కక్కులూర్ ప్రదీప్ బైండ్ల సామి. దోస్వాడ రాంబాబు. జంగయ్య. జాంగిర్. నరసింహ. రాజు వెంకటయ్య పాల్గొన్నారు.

# చెరువు కబ్జా చేసిన మాట అవాస్తవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 23): చెరువును కబ్జా చేసిన మాట అవాస్తమని రైతు సాతూరి లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామ రెవెన్యూ పరిధి 62 సర్వే నంబర్‌లో గుంటవాని చెరువు కబ్జా చేశారని శుక్రవారం మేజర్‌న్యూస్ సూర్య దినపత్రికలో ప్రచురితం కావడం జరిగిందన్నారు. శనివారం ఆయన మేజర్ న్యూస్‌తో తెలుపుతూ...గుంటవాని చెరువు మాపట్ట పొలంలో ఉన్నది వాస్తవమని, అది చెరువు కాదని తెలిపారు. మేము ఎక్కడ తూములు తొలగించలేదని, కొంత మంది వ్యక్తులు మా పై వ్యక్తి గత కక్షతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారికి ఉన్న పలుకుబడితో మా పొలాన్ని కబ్జాచేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై కందుకూరు తాహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు ధరఖాస్తు చేశామని రైతు లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# కులగణన కుటుంబ సర్వే ఆన్‌లైన్‌లో నమోదు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 23 ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన కులగణన కుటుంబ సర్వే కొందుర్గు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్వే 91 శాతం పూర్తి చేశారని ఎంపిడిఓ లక్ష్మీఅనురాద తెలిపారు. శనివారం కొందుర్గు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఆవరణలో కుటుంబ సర్వే ఆన్‌లైన్‌లో నమోదు ప్రారంభిచారు. విశ్వనాథ్‌పూర్, ముట్పూర్, లాలాపేట్, వెంకిర్యాల గ్రామాల కులగణన సమగ్ర సర్వే 30 నుండి 40 వరకు కుటుంబాలను ఆన్‌లైన్లో నమోదు చేసినట్లు వివరించారు. సర్వేకు సంబందించిన దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వివరించారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : రాజు గౌల్లారి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు23): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రాజుగౌల్లారి అన్నారు. శనివారం మండలంలోని తూప్రఖుర్ధులో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భగా రాజు మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు పేద ప్రజలుకు చేరేందుకే సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నారని తెలిపారు. తుప్రాఖుర్ధులో సర్వే విజయవంతం చేసిన ఎనిమినేటర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

- తలపై వంటిపై తీవ్ర గాయాలు
- హత్య చేశారని అనుమానిస్తున్న కుటుంబీకులు
- కుమ్మరి పల్లి తండాలో విషాదం



మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబీకులు, వివరాలు సేకరిస్తున్న పోలీస్ అధికారులు

ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః అనుమానాస్పదంగా కుమ్మరిపల్లి గ్రామపంచాయతీ భోజ్యా నాయక్ తాండ చెరువు అలుగు లో ఓ వ్యక్తి మృతి చెందాడు.ఆ వ్యక్తి అదే తండాకు చెందిన వర్త్య పండరి (34) తండ్రి భీమ్లా నాయక్ గా గుర్తించారు.గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందజేయడంతో డీఎస్పీ శ్రీనివాస్, సిఐ రఘురాం, ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్,అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు.కుటుంబీకులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కుమ్మరి పల్లి గ్రామపంచాయతీ భోజ్యా నాయక్ తాండకు చెందిన వర్త్య పండరి (34) తండ్రి భీమ్లా నాయక్,మృతుడు కొంత కాలంగా హైదరాబాదు లోని లింగంపల్లి రైల్వే స్టేషన్ పార్కింగ్ సబ్ కాంట్రాక్ట్ తీసుకొని హైటెక్ సిటీలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం 11:40 నిమిషాలకు అతని భార్య దివ్య కు ఫోన్ చేసి గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పాడు.అందాజ మధ్యాహ్నం 2:20 సమయంలో ఫోన్ చేయగా ఊరికి వచ్చాను అని తర్వాత ఫోన్ చేస్తాను అని ఫోన్ కట్ చేశాడు. అందాజ 7 గంటల సమయంలో ఫోన్ చేయక స్విచ్ ఆఫ్ వచ్చిందనీ, 7 గంటల సమయంలో అతని వదిన అనూష కు బయటకి వస్తానని చెప్పి వెళ్లిపోయి తిరిగి రాలేదు.శనివారం ఉదయం 7:10 గంటల సమయంలో మృతుడి అన్న శ్రీనివాస్ భార్య దివ్యకు ఫోన్ చేసి తమ్ముడు పండరి ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చంపేశారని



పండరి( ఫైల్ ఫోటో)

తెలిపాడని, వెంటనే బయలుదేరి రాగా కుమ్మరి పల్లి తండా చెరువు అలుగులో మృతి చెంది ఉన్నాడని, అక్కడ పడి ఉండడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందజేశారు.పోలీసులు డాగ్స్ స్కాట్ తో అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి పంపి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబీకులు మాత్రంగుర్తుతెలియని వ్యక్తులు అతని నుదిటిపై భుజంపై బలంగా కొట్టడంతో మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతని భార్య దివ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రఘురాం తెలిపారు.

# క్యాన్సర్ పరిశోధన రంగంలో స్ఫూర్తిదాయకం రాకేశ్‌మెంగ్‌జీ

- కేంద్ర విజ్ఞాన శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా
- కృషి, పట్టుదలతో ముందుకు సాగుతున్న కొడంగల్ యువ శాస్త్రవేత్త

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 23): సామాన్య కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యాభ్యాసం కోసం కృషి , పట్టుదలతో ముందుకు సాగుతున్నాడు కొడంగల్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన రాకేశ్‌మెంగ్‌జీ. కొడంగల్ పట్టణంలోని ఆదర్శ విద్యామందిర్‌లో 7వ తరగతి వరకు విద్యను అభ్యసించి జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశాడు. సైన్స్‌పై ఆసక్తి కనబర్చుతూ ఇంటర్ విద్యను కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళశాలలో పూర్తి చేశాడు. అక్కడి నుంచి పాలమూర్ విశ్వవిద్యాలయంలో 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను చేపట్టి బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీలు సంపాదించాడు. అకాడమిక్ ఎక్సలెన్స్ పరిశోధన పట్ల ఉన్న ఆసక్తి ఆయనను సీఎస్ఐఆర్, ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) హైదరాబాద్‌లో రీసెర్చ్ ఫెలోగా చేరేలా చేసింది. సీనియర్ సైంటిస్ట్ అయిన డాక్టర్ అవిజిత్ జానా మార్గదర్శకత్వంలో డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీ ఇటీవల డాక్టరల్ డిగ్రీని పూర్తి చేశాడు. పీహెచ్‌డీ సెన్సింగ్, ఇమేజింగ్, ఫోటో రెస్పాన్సివ్ యాంటీ కాన్సర్ డ్రగ్ డెలివరీ కోసం పెరిలీన్ మోనోయిమైడ్ డెరైవ్ట్ నియర్ ఇన్‌ఫ్రారేడ్ ఫ్లోరోసెంట్ ప్రోబ్స్‌పై దృష్టి సారించింది. ఆయన సంచాలనాత్మక పరిశోధన క్యాన్సర్ డయాగ్నోస్టిక్స్, థెరప్యూటిక్స్‌లో ప్రత్యేకంగా బయోఇమెజింగ్, టార్గెటెడ్ డ్రగ్ డెలివరీలో కొత్త మార్గాల వైపు మళ్లించింది. సూర్యకాంత్, సరోజినీ దంపతుల కుమారుడు రాకేశ్‌మెంగ్‌జీ తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకునే విధంగా పట్టుదలతో ముందుకు సాగుతున్నాడు. క్యాన్సర్ చికిత్స కోసం రూపోందించిన విభాగంలో



కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న రాకేశ్ మెంగ్‌జీ

అవార్డులను అందుకున్నాడు. భవిష్యత్‌లో మెదడు క్యాన్సర్ చికిత్సలో మరెన్నో ఆవిష్కరణలను రచించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యాంటి క్యాన్సర్, డ్రగ్ డెలివరీ పరిశోధనలో డాక్టరేట్ పట్టా రీసెర్చ్ సైంటిస్ట్‌గా పని చేస్తున్న డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీ తన కేరీర్‌ను వినూత్న పరిశోధనల ద్వారా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సా విధానాలను అభివృద్ధి చేసేందుకు అంకితం చేశాడు. పీహెచ్‌డీ పరిశోధనకు గుర్తింపుగా తాజాగా శనివారం ఢిల్లీలో ఏసీఎస్ఐఆర్ (అకాడమి ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్) కన్వోకేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యాంటి క్యాన్సర్, డ్రగ్ డెలవరీ పరిశోధనలో డాక్టర్ రాకేశ్ మెంగ్‌జీ సేవలకు గుర్తింపుగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు రమేశ్, దిలీప్, మణిదీప్, అయ్యప్ప తదితరులు డాక్టర్ రాకేశ్‌మెంగ్‌జీని అభినందించారు.

# ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ఆద్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః ప్రజలకు అనారోగ్య సమస్యల బారిన పడకుండా,అనారోగ్య సమస్యలు పడిన వారిని గుర్తించేందుకు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు.శనివారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ లోని 32వ వార్డు శివరాం నగర్ కాలనిలో మెడికల్ క్యాంపును ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ నిర్వహించారు.ఈ సంద ర్భంగా మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ...ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణంలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.నిర్వహించిన మెడికల్ క్యాంపును 200 మంది సద్వినియో గం చేసుకోవడం సంతోషకరమని అన్నారు. రాబోయే రోజుల్లో వికారాబాద్ పట్టణంలో మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని,వచ్చే వారం శివారెడ్డిపేట్ లో నిర్వహించబోయే మెడికల్ క్యాంపుకి ఎంఐఎం ఎమ్మెల్యే హాజరుకానున్నారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ ఇమ్రాన్, షేక్ జలీల్, షైబాజ్ ఖాన్, మహమ్మద్ రఫీ, రవీందర్ అడ్వకేట్, మహమ్మద్ ఆబిద్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



చెక్కులు అందజేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 23) : పేదలకు అధునాతన వైద్య సేవలు పొందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడకు చెందిన ఎడ్ల చిన్న 19,500 రూపాయలు, కొలగని విఘ్నేష్‌లకు 12,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం మున్సిపాలిటీ కార్యలయ ంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్పొరే ట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకున్న పేద వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయుత లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో

# నేడే కార్తీక దీపోత్సవం

- ధర్మకర్త పురందర చార్ శుక్రవార్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః తాండూరు పట్టణ సమీపంలో ని అంతా రం గ్రామం దస్తగిరిపేటలో వెలసి ఉన్న శ్రీ దేవి భూ దేవి శ్రీ వెంక టేశ్వర స్వామి వారి దేవస్థానంలో నేడు ఆదివారం నాడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగనున్నాయి సాయంత్రం ఐదున్నర గంటలకు కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహి ంచడం జరుగుతుందని ఆలయ అర్చకులు ధర్మ కర్తలు పురందర చార్ శుక్రవార్ ఒక ప్రకట నలో



పేర్కొన్నారు. భక్తులు శ్రీవారి సేవలో పాల్గొని స్వామి వారి ఆసిస్సులు పొందగలరు అని ఆయన అన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని చంద్రగిరిలోని విశాలవం తమైన ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వెలసి ఉండడంతో ఈ టెంపుల్‌కు స్వామి వారి భాగ్యం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అందుకు తగ్గట్లుగానే ఆలయ పూజారులు అన్నీ సౌకర్యాలు కల్పిస్తూ పూజలు, అర్చనలు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి వీడ్కోలు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 23)ః బషీరాబాద్ మండలం పరిధి లోని జీవన్గీ బార్కల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి, ఇటీవల బదిలీ పై వెళ్లిన బొంరాస్‌పేట్ మండలంలోని (ఎం.పి.యూ.పి.ఎస్) కొత్తూరు ప్రాథమి కోన్నంత పాఠశాలకు మహామద్ అన్వర్ ఉపాధ్యాయునికి, ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయు లు, మొహిద్, కిరాణ, మధు, జోహార్, వెంకట్రాములు, చందన, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశా లలో పనిచేసిన అన్వార్ సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో అన్వర్ బాధ్యతగా విధులు నిర్వహించారని కొనియాడారు. తోటి ఉపాధ్యాయులతో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు నర్సమ్మ, స్థానిక ఉపాధ్యాయులు బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

## – మండల వ్యవసాయాధికారిణి వాణి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారిణి వాణి

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు ఉంటాయని నందిగామ మండల వ్యవసాయాధికారిణి వాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు ఉద్యానవనశాఖ ద్వారా రాయితీలు, ప్రోత్సహకాలు అందిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు నందిగామ మండలం చేగూర్ గ్రామంలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయిల్ ఫామ్ సాగు విస్థరణాధికారి రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఏఓ వాణి, మామిడిపల్లి, నందిగామ క్లస్టర్ల వ్యవసాయ విస్థరణాధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగు సంవత్సరాలకు కాపు ప్రారంభమై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో రైతులకు నికర ఆదాయం ఉంటుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు వేసుకోవచ్చని, ఆయిల్ ఫామ్ మొక్కలకు తెగుళ్లు, చీడపీడల బేడద ఇతర పంటలతో పోలిస్తే చాలా ఉంటుందని వాణి వివరించారు. ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలులో దళారి వ్యవస్థ లేదని, నేరుగా రైతుల నుండి ఆయిల్ కంపెనీలు కొనుగోలు చేస్తాయని ఆమె వెల్లడించారు. అంతేగాకుండ గెలలు కొనుగోలు చేసిన 15 రోజులలోపు రైతుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా డబ్బు జమ చేయబడుతుందని ఏ.ఓ వివరించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగుకు ఇతర పంటలతో పోలిస్తే ఖర్చులు పోను ఎకరాకు నికరంగా లక్ష రూపాయల పైన ఆదాయం వస్తుందని తెలిపారు. గెలల దిగుబడి మూడు నుండి నాలుగు సంవత్సరాల మధ్య ప్రారంభమై 7వ సంవత్సరం నుండి దిగుబడి నిలకడగా వస్తుందని ఏఓ పేర్కొన్నారు. ఈ పంట హెక్టారుకు 25 నుండి 30 టన్నుల ఫామ్ ఆయిల్ గెలలు దిగుబడి వస్తుందని, ఉద్యాన పట్టు పరిశ్రమ ద్వారా రాయితీలు ఉన్నాయన్నారు. ఆయిల్ ఫామ్ మొక్క యొక్క ధర 193 రూపాయలకు ఒక మొక్క ఇవ్వబడుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 80 నుండి 100% రాయితీపై డ్రిప్ ఏర్పాటు చేస్తారన్నారు. ఆయిల్ ఫామ్ సాగు, ఎరువుల కొరకు ఒక ఎకరానికి 4200 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు రైతులకు ప్రభుత్వం చెల్లిస్తుందని ఏఓ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఏఓ వాణి కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏఇఓ వెంకటేష్, మామిడిపల్లి ఏఇఓ రవినాయక్, చేగూర్, సమీప గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ విచారణ



రోటిబండ తండాలో విచారణ చేపడుతున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యులు

కొడంగల్ / బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 23): రాష్ట్రంలో సంచలనం రేపిన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్లలో అధికారులపై జరిగిన దాడి సంఘటనపై మానవహక్కుల కమిషన్ విచారణ జరిపింది. శనివారం లగచర్ల, రోటిబండ తండాలో పర్యటించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రతినిధులు దాడి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక గిరిజనులపై పోలీసులు దాడి చేశారని, అక్రమంగా అరెస్టు చేశారని అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్, ఇద్దరు ఇన్‌స్పెక్టర్‌లు రోహిత్‌సింగ్, ప్రకాశ్ శర్మ క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు లగచర్లకు వచ్చినప్పుడు ఏం జరిగిందని, అధికారులపై దాడి, ఆ తర్వాత పోలీసులు అరెస్టు చేసిన తీరును కమిషన్ సభ్యులు స్థానిక ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. పోలీసులు తమపై దౌర్జన్యం చేశారని, అర్ధరాత్రి తమ ఇళ్లలోకి చొరబడి తమ వాళ్లను అరెస్టు చేసి జైలుకు పంపించారని అధికారులకు తెలిపారు. అంతే కాకుండా విద్యుత్ సరఫరాను నిలిపి వేసి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. పోలీసులు ఇళ్లకు వచ్చినప్పుడు మహిళా పోలీసులు ఉన్నారా..? అరెస్టు చేసిన వారిని కొట్టారా అనే విషయాలపై కమిషన్ సభ్యులు ఆరా తీశారు. దాడి జరిగిన రోజు పోలీసులు తమపై కూడా దాడి చేశారని, ఆ దెబ్బలకు ఇంకా బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అణగారిన వర్గాలకు చెందిన వారిమని తమకు న్యాయం చేయాలని కమిషన్ సభ్యులతో కోరారు. ఘటన జరిగిన రోజు గాయపడిన బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించాలని ఏఎన్ఎంను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యులు మాట్లాడుతూ లగచర్ల ఘటనపై పూర్తి స్థాయి విచారణతో మానవహక్కుల కమిషన్‌కు నివేదికను అందించనున్నట్లు తెలిపారు. లగచర్ల ఘటనపై ఆదివారం కూడా కమిషన్ సభ్యులు విచారణ కొనసాగించే అవకాశం ఉందని సమాచారం. ఈ సందర్భంగా డీటీడబ్ల్యు కమలాకర్‌రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తహసీల్దార్ కిషన్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్ రవూఫ్ తదితరులు ఉన్నారు.

# జల్ పల్లి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

## ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 23):జల్ పల్లి మున్సిపాలిటీలో గల పెండింగ్ పనులకు హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేయించిన మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శనివారం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులను 1,5,8,10,11, 21, 23 వార్డులలో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సదుపాయాలు గతంలో శంకుస్థాపనలు చేసిన పెండింగ్ పనులకు ఉపయోగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన నిధులను గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న పనులకు ఉపయోగించాలని కమిషనర్ వెంకట్రామ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్లా గాలిబ్, సయ్యద్ ఆరిఫ్ అలీ, బర్కత్ అలీ, అలీ మన్సూరి, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్




ఓటరు నమోదును పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 23): ప్రత్యేక ఓటరు నమోదును జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. శనివారం కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషన్ బలరాంనాయక్‌తో కలిసి కొడంగల్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 237, 238, 239, 240 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదును 18 సంవత్సరాలు నిండిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల కోసం ఆదివారం కూడా ఆయా పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఆర్ఎస్‌సి ప్లాంట్ మూసివేయండి




మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 23)៖ ఆర్ఎమ్‌సి ప్లాంట్ మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడలని బిఆర్ఎస్ బిఆర్ఎస్ యువ నాయకులు కార్తీక్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని శనివారం బిఆర్ఎస్ యువ నాయకులు కార్తీక్‌రెడ్డి, కొదండరామిరెడ్డి, తొకల శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో ఆర్ఎమ్‌సి ప్లాంట్ మూసివేయాలని నాయకులు, స్థానికులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ, నార్సింగి మున్సిపల్ పరిధిలోని మైహోమ్ అవతార్ , హాల్‌మార్క్ విసినియా అపార్ట్‌మెంట్‌లలో నివసించే 15వేల మంది నివాసితులకు ఈ ప్లాంట్ నుండి వచ్చే శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని తక్షణమే ఈ ప్లాంట్ మూసివేయాలని కొరారు. రాత్రి సమయంలో బరించలేని బ్లాస్టింగ్‌లు, దుమ్ము, దూళితో ఇబ్బందుల పడుతున్నామని ఎంతమంది అధికారులకు విన్నవించుకున్నా ఉపయోగం లేదని, దీనిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చే స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతం, శ్రీకాంత్, జైపాల్‌రెడ్డి, గోపాల్‌రావు, సుబ్బారెడ్డి, అశోక్, ప్రభాకర్‌రెడ్డి, కవిత, రాధిక, మైత్రి, దిపికలతో పాటు కౌన్సిలర్ పద్మారావు, నవీన్, ధనరాజ్, రూపారెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, ఏర్పుల శ్రీకాంత్, ఉపేంద్రనాధ్‌రెడ్డి, యాళల కిరన్, కిర్తిలతా, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మీ, షేక్ ఆరిఫ్, బబ్లూ, మాల్యాద్రి నాయుడు, బోడ్డు శ్రీధర్, భాను, భాస్కర్, శ్రీనివాస్‌చారి, రవిసాగర్, సుమ, రేఖ, బిందు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుంచే విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

## • రామేశ్వర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ట్రస్మా ఉపాధ్యక్షులు గోనె హనుమంత రెడ్డి





శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 23)៖ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం అత్యంత కీలకం అని ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ విజ్ఞాన భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో నిర్వహించిన స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్-3 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఈ తరహా కాన్ఫరెన్సులు ముఖ్య పాత్ర పోషిస్తాయి. విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎస్ఎల్సి లు దోహదం చేస్తాయి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేపట్టిన నృత్యాలు, ప్రదర్శనలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ట్రస్మా ఉపాధ్యక్షులు గోనె హనుమంత్ రెడ్డి, రాజపేట మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు వినోద్ జాదవ్, మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వంశీ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు గోనె సంగీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు సామాజిక బాధ్యతలపై ప్రాధాన్యత

● డాక్టర్ ఇషత్




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల జగదిరిగుట్ట (శామీర్ పేట)లో ఎన్ సీ సీ డే లో పాల్గొన్న విద్యార్థులు




శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 23): విద్యార్థులు తమ విద్యతో పాటు సామాజిక బాధ్యతలను అలవర్చుకోవడం అవసరమని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇషత్ అన్నారు. కళాశాల ప్రాంగణంలో శనివారం ఎన్‌సీసీ డే సందర్భంగా ఎన్‌సీసీ సీటీవో స్రవంతి ఆధ్వర్యంలో 1టీ గర్ల్స్ బీఎన్ ఎన్‌సీసీ సికింద్రాబాద్ కేడెట్‌లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఇషత్ మాట్లాడుతూ, విద్య మాత్రమే కాదు, ప్రకృతి సంరక్షణతో పాటు సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం. విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేత, ఎన్‌సీసీ సీటీవో స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో నాటిన మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకలుగా నిలుస్తాయి అని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరమర్శిస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని



యాలాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): మండలం బెన్నూర్ గ్రామంలో గుండె పోటుతో మరణించిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు ప్యాట గోవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతు కుటుంబానికి అండగా ఉంటామని ఎవరు అధైర్య పడవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గురురాజ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన అధికారులు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని ఊటుపల్లి, తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాలను దోమ మండల తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల అభివృద్ధికై ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రకళ, మనోహర, రూహీన బేగం, సత్యనారాయణ, లక్ష్మీబాయి విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనను బహిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గాగిల్లాపూర్ ఎన్ఎస్కెకె హైస్కూల్లో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. ఈ ప్రదర్శనలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించినప్పటికీ, జిల్లా అధికారులు తగిన సమన్వయం లేకుండా తూతూ మంత్రంగా ప్రదర్శన నిర్వహించారని ఉపాధ్యాయ సంఘాలు విమర్శించాయి. ఉపాధ్యాయుల తరఫున ఎన్నికైన ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ని ఆహ్వానించకపోవడం, ఉపాధ్యాయ సంఘాలకు కనీస సమాచారం అందించకపోవడం వంటి కారణాలతో ఈ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాలు జిల్లా అధికారులు భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా సమన్వయం మరియు పారదర్శకతతో ప్రదర్శనలను నిర్వహించాలని డిమాండ్ చేశాయి. టిపియుఎస్, ఎస్టీయూ, యూటీఎఫ్, టియుటీఎఫ్ వంటి సంఘాలు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించగా, శ్రీధర్, గడప నవీన్, వెంకటేశ్వర్లు, జయసింహా రెడ్డి, మదన్ రెడ్డి, విట్టల్, బ్రహ్మాచారి, రాఘవేందర్లు నిరసనలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శన నిర్వహణలో సమన్వయ లోపం కారణంగా ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, జిల్లా అధికారుల ఒంటెద్దు పోకడలను ఖండించాయి.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు రావాలి

బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

పూడూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 23): గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని భాకాపూర్, చింతలపల్లి గ్రామాలలో నిర్మించిన బిటి రోడ్డును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ కలలు కన్నా రాజ్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజా వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింలు, నాయకులు కండ్లపల్లి శ్రీనివాస్, షకీల్ కృష్ణ, కృష్ణ రెడ్డి సత్తయ్య, ప్రభాకర్ యువ నాయకులు భాస్కర్, వీరేశం, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో చేయూత



పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్‌ను అందించిన యూత్ ఫర్ సేవా సంస్థ ప్రతినిధులు

బొంరాస్‌పేట్, నవంబరు 23 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని యూపీఎస్ నాందర్‌పూర్ పాఠశాలలో యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ సహకారంతో డిజిటల్ టీవీ, సోలార్‌ప్యానల్ బ్యాటరీ బ్యాకప్, శుభ్రమైన తాగునీరు అందించేందుకు ఆర్ఓ ప్లాంట్‌ను పుండరీక్షం, సంస్థ ప్రతినిధులు సతీశ్ తదితరులు టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్‌ఫర్ సేవా సంస్థ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతను ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీవీ నాయకులు గౌరారం గోపాల్, పాఠశాల హెచ్‌ఎం రామయ్య, వెంకట్‌రెడ్డి, జీవన్‌కుమార్, స్రవంతి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు పోలీస్ సబ్ డివిజన్‌లలో ఎస్‌లు బదిలీలు

● పెద్దెముల్ ఎస్ఐగా శ్రీదర్ రెడ్డి, యాలాల్ ఎస్ఐగా గిరి

తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 23): తాడూరు సబ్ డివిజన్ పరిధిలోని పెద్దెముల్, యాలాల్ పోలస్ స్టేషన్ లకు నూతన ఎస్ఐలు వచ్చారు. యాలాల్ ఎస్ఐగా పెద్దముల్‌లో పని చేస్తున్న ఎస్ఐ గిరిని బదిలీ అయ్యారు. యాలాల్‌లో పని చేస్తున్న ఎస్ఐ శంకర్‌ను ఎస్పి ఆఫీస్‌కు అటాజ్ అయ్యారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లో వేటింగ్‌లో ఉన్న శ్రీదర్‌రెడ్డిని పెద్దెముల్ ఎస్ఐగా పోస్టిగ్ ఇచ్చారు. ఈ మేరకు శనివారం నాడు జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి ఉత్తర్వు జారీ చేశారు. నేడో రేపో వారు ఆయా పోలస్‌స్టేన్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

## కర్ణాటక మంత్రితో మండల నాయకులు భేటీ



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 23): మండలం నాయకులు కర్ణాటక పోతుగంటి రోడ్డు ప్రారంభోత్సవంలో కర్ణాటక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చరణ్ పటేల్ తాండూర్ శాసనసభ్యులు బొయ్యని మనోహర్ రెడ్డితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,తాండూరు ఏఎంసి డైరెక్టర్ మొగులయ్య, యాలాల్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,యువ నాయకుడు కలాల్ చంద్రశేఖర్ గౌడ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్

కొడంగల్, నవంబరు 23 (మేజర్ న్యూస్): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని తహసీల్దార్ బీ. విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కొడంగల్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో వంట సామాగ్రి, బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత



బంట్వారం, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): బొప్పునారం గ్రామానికి చెందిన బి. లక్ష్మయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం మొగులయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం బొప్పునారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ యాదవ్ లబ్ధిదారునికి వారి చేతులమీదుగా చెక్కును అందించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ మార్కెట్‌ను తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు, ఐఏఎస్ పి. ఉదయ్ కుమార్.









తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(నవంబర్ 22) :అంతర్జాతీయ ప్రమాణాలతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో పండ్ల మార్కెట్ ను నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు, ఐఏఎస్ పి. ఉదయ్ కుమార్ అన్నారు.శుక్రవారం కోహెడ లో నిర్మించబోయే మార్కెట్ స్థలాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఐఏఎస్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కోహెడలో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని అన్నారు.రైతులందరికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణాలు చేపడతామన్నారు. అదే విధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామని అన్నారు.సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు దిగుమతులు జరుగుతాయని తెలిపారు.త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు ఆర్. లక్ష్మణుడు, ప్రాంతీయ సంచాలకులు మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఎస్ ఈ లక్ష్మణ్ గౌడ్, డి.ఈ రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహ రెడ్డి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యాంశాలలో మార్పులు.... మెరుగైన మూల్యాంకన పద్ధతులు

## ★గ్లోబలైజేషన్ లిబరలైజేషన్ ప్రవేటైజేషన్ డిజిటలైజేషన్ విద్యా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 23): విద్యార్థులకు నైపుణ్యాలను అందించేందుకు మున్ముందు గ్లోబలైజేషన్ ప్రైవేటైజేషన్ డిజిటలైజేషన్ విద్యా వ్యవస్థ పై తీవ్ర ప్రభావం పడుతుందని పరీక్షలు మూల్యాంకనం మీద బాలకృష్ణారెడ్డి ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలలో పరీక్షల విధానం, మూల్యాంకనం అనే అంశం మీద ఒకరోజు సెమినార్ ను ఎం వి ఎస్ ఆర్ మరియు మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో సంయుక్తంగా శనివారం నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ... గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ డిజిటలైజేషన్ విద్య వ్యవస్థలపై చాలా ప్రభావం చూపుతాయని అన్నారు. కోవిడైజేషన్ అనే కొత్త భావన పరిచయం చేస్తూ కోవిడ్ -19 మహమ్మారి సమయంలో స్వీకరించిన డిజిటల్ అధ్యయనం మరియు మూల్యాంకనం మార్పుల గురించి వివరించారు. కార్పొరేట్ సోషియల్ రెసిడెన్సిబిలిటీ వంటి అంశాలను చర్చిస్తూ డిజిటల్ పాలన మరియు నిరంతర మూల్యాంకన పాత్రను వివరించారు. ఆవశ్యకమైన ఆవిష్కరణలను ప్రపంచ విద్యా ప్రమాణాలను అనుగుణంగా అమలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రారంభ కార్యక్రమం విభిన్న సన్మానాలతో దీప ప్రజ్వలనతో ప్రార్థన గీతంతో ప్రారంభించారు. డాక్టర్ సి పి వర్ధని సీనియర్ డిన్ పరీక్షలు సెమినార్ లక్ష్యాలను నిర్మించడంలో పరీక్ష సంస్కరణల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన వివరించారు. డాక్టర్ విజయ గుంటూర్ ఎం.వి.ఎస్.ఆర్ ప్రిన్సిపల్ విద్యార్థుల పరిశ్రమ తయారికి అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు మున్ముందు పాఠ్యాంశాలలో మార్పులు మెరుగైన మూల్యాంకన పద్ధతులు అవసరాన్ని తెలియజేశారు. పివిఆర్ కశ్యప్ మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రశంసిస్తూ,సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చకు వేదికగా ఉండే ఇటువంటి సెమినార్లు తరచుగా నిర్వహించడం అవసరమని చెప్పారు. అన్ని విద్యాసంస్థలలో ప్రామాణిక మరియు ఏకరీతిగా ఉన్న మూల్యాంకర విధానాలు అవసరమని హైలెట్ చేశారు. జూపూడి సుధాకర్ మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ కోశాధికారి.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పరీక్షా సంస్కరణలు ప్రాముఖ్యతను చెప్పారు. ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం ఐఐటి హైదరాబాద్ ఎన్ఈపి 2020 లోని నూతన పద్ధతులు ఆచరణాత్మక బోధనా విధానాల గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నారు. అభయ్ ఇంటర్నేషనల్ బెంగళూర్ ప్రస్తుత కాలంలో పాఠాలు పరీక్ష విధానంలో ఎదురయ్యే సలహాల్ల పై రామచంద్రరావు మాట్లాడుతూ... శా యి విధానాలను స్వీకరించాల్సిన అవసరాన్ని చర్చించారు, ప్రొఫెసర్ అప్పారావు ఎన్ఐటి వరంగల్ మూల్యాంకనా పద్ధతులు ఫలితాల ఆధారిత విద్య వ్యూహాలపై తన అనుభవాలను పంచుకున్నారు. పలువురు ప్రొఫెసర్లు ముగింపు సమ్మేళన పలు కీలకమైన సమావేశంలో అభిప్రాయాలను పంచుకున్నారు. వక్తుల విశిష్టమైన సూచనలను గుర్తించి వాటిని అమలు చేయడం ఎంతో అవసరమో అని చెప్పారు.విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులకు దారి తీసే కార్యచరణ ప్రణాళికల పై అవగాహన కలిగించడంలో కీలకమైన పాత్ర పోషించింది అన్నారు. కార్యక్రమంలో ఎం వి ఎస్ ఆర్ ఈ సి మరియు ఎం ఈ సి యజమాన్యం 206 అధ్యాపకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ జిమ్ ఆర్ట్ ప్రింటర్స్, సఫైస్ సిస్టమ్స్, జెనెటిక్ సిస్టం వంటి స్పాన్సర్లు పాల్గొన్నారు.

# యారన్ డిపో ప్రారంభంతో పద్మశాలీయులకు చేయూత

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ చేనేత విభాగం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 23):యారన్ డిపో ప్రారంభంతో పద్మశాలీయుల కష్టాలు తీరుతాయని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీల కష్టాలను తీర్చేందుకు వేములవాడలో నూతనంగా యారన్ డిపో ప్రారంభం చేశారు. ఈ మేరకు శుక్రవారం పద్మశాలి చేనేత విభాగం తరపున సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పద్మశాలీలు ఎక్కడినుండో నూలు కొనుగోలు చేసి బట్ట తయారు చేసి అమ్ముకోవడం కష్టంగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి పద్మశాలీల కొరకై వేములవాడలో నూతనంగా యారన్ డిపో ప్రారంభించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పద్మశాలీ చేనేత విభాగం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ వరలక్ష్మి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మసన రవికుమార్, ప్రధాన కార్యదర్శి భోగ జగదీష్, కొనంపేట నర్సింగ్, సంఘీ శెట్టి సత్య సాయిబాబు, ఏలే నరేందర్, బొల్ల వెంకటేష్, కొంకతి ఆంజనేయులు, కొంగర కర్ణ శ్రీ పాల్గొన్నారు.

# నేడు పద్మశాలి కార్తీక మాస వనభోజనం మహోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 23):కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర పొదుపు సంఘం ఆధ్వర్యంలో నేడు కార్తీకమాస వనభోజన మహోత్సవం ఉంటుందని పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ వనభోజన మహోత్సవం మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సభ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు శ్రీరామ కాలనీ పద్మశాలి సంఘం సభ్యులు, కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని శ్రీరామ కాలనీ పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు కోరారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే ఆలయాలపై దాడులు

## హిందూ సంఘాల రాస్తారోకో, ధర్నా



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 23): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే రాష్ట్రంలో ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఫరూఖ్‌నగర్‌లోని బసవన్న ఆలయంలో జరిగిన సంఘటనకు నిరసనగా శనివారం భజరంగ్‌దళ్ పిలుపు మేరకు హిందువాహిని, విశ్వహిందు పరిషత్‌లతో పాటు హిందూ సంఘాలు పట్టణంలోని ముఖ్య కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీహెచ్‌పీ రాష్ట్ర నాయకులు సుభాష్, కొత్తకోట ధర్మశాస్త్ర పీఠం స్వామీజీ శివానంద స్వామి, చెట్ల వెంకటేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు కావాలనే హిందూ దేవాలయాలపై దాడులు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే నిత్యం ఆలయాలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఫరూఖ్‌నగర్‌లో సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా నిందితులను గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారని అన్నారు. స్వచ్ఛందంగా జరిగిన సంఘటనకు నిరసన తెలుపుతున్న తమను అడ్డుకోవాలని చూస్తున్న పోలీసులు నిందితులను ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. గతంలో ఆలయాలపై దాడులు చేసిన వ్యక్తులను గుర్తించినా వారికి మతిస్థిమితం సరిగ్గా లేదని ముద్ర వేసి వదిలేయడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. శివలింగాన్ని మాయం చేసి విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో నిర్వహిస్తున్న హిందూ సంఘాల నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో పోలీసులకు, హిందూ సంఘాల కార్యకర్తల మధ్య కాసింత తోపులాట జరిగింది. హిందూ సంఘాల నాయకులు గుడాల రమేష్, గూడెం రమేష్, వంశీ, ప్యాట అశోక్, మురళీ, శివానంద్, కాసోజు శివ, శివశంకర్, రాంచందర్, మనోహర్, రమేష్, జుట్టు అనిల్, నందిగామ నర్సింలు, గిరి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో నూతన ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవం... ముఖ్య అతిథిగా రమేష్ గుప్తా





కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 23):దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధార్థ నగర్ కమ్యూనిటీ హాలులో శనివారం ఆర్యవైశ్య సంఘం నూతనంగా ఏర్పడిన మొదటి కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆర్యవైశ్య నేత ఇంగు వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు.సభ ప్రారంభంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షుడు బెలిది రమేష్ గుప్త హాజరయ్యారు. ఆత్మీయ అతిథులుగా బచ్చు నగేష్ గుప్త, బల్లి శ్రీనివాస్ గుప్త, బెజుగం శ్రీనివాస్ గుప్త, రెబెల్లి శ్రీనివాస్ గుప్త, రాయల శ్రావణ్ కుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు. ఇంగు వెంకటేశం గుప్త ఆర్యవైశ్య సంఘం ప్రధాన లక్ష్యాలను నూతన కమిటీకి వివరించి, వారి కార్యకలాపాలకు మార్గదర్శనం చేశారు.
ఆర్య వైశ్యుల అభివృద్ధి కోసం పాటు పడుతూ : కమిటీ అధ్యక్షుడు రాము గుప్తా మాట్లాడుతూ, "ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పాటుపడి, సంఘ సమస్యలను పరిష్కరించే వేదికగా ఈ కమిటీ నిలుస్తుంది. రాబోయే మూడేళ్లలో మేడ్చల్ జిల్లాలో ఆదర్శ వంతమైన వైశ్య సంఘంగా ఈ కమిటీ ఎదుగుతుంది" అని తెలిపారు.నూతన కమిటీ సభ్యులు తమ విధి నిర్వహణలో సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, మహిళా సభ్యులు, మండల, జిల్లా సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# దేశవ్యాప్తంగా ప్రజలు మోడి నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

### బిజెపి మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23) : దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మకుండా ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అనడానికి మహారాష్ట్రతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శన మని మాజీ ఎంపిపి, బిజెపి పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి వెంకటాద్రీ టౌన్ షిప్ చౌరస్తాలో ఎన్నిల ఫలితాలతో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలన్నా, ప్రత్యర్థి దేశాలను తిప్పికొట్టాలన్న ఇది మన ప్రధాని నరేంద్ర మోడితోనే సాధ్యమని యావత్ భారతదేశం విశ్వసిస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని అబద్ధాలు చెప్పిన ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు నావత్ సురేష్ నాయక్, నాయకులు బస్వరాజ్ గౌడ్, గొంగళ్ళ బాలేష్, జగదీష్ గౌడ్, మాజీ ఎంపిటీసీ నీరుడి రామారావు, సత్యనారాయణ, మహేష్, వెంకటేష్ పటేల్, కరుణాకర్, బిక్షపతి గౌడ్, పెద్ది స్నేహ, మహేష్, యాదగిరి, శివ కుమార్, అజయ్ యాదవ్, రావుల శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో బీజేపీ ఘనవిజయం

### ● విజయోత్సవంలో చంద్రా రెడ్డి హర్షం



కీసర,మేజర్ న్యూస్ (నవంబర్,23):మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘనవిజయాన్ని పురస్కరించుకుని నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి చౌరస్తా వద్ద విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, "మహారాష్ట్ర ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంపై తమ విశ్వాసాన్ని చాటిచెప్పారు. బీజేపీకి ఈ ఘనవిజయం దేశవ్యాప్తంగా ప్రజల మద్దతుకు నిదర్శనం" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, మామిడి జంగారెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వల్లాల శ్రీనివాస్ రాజు, కపిల్ చారి, నర్సింగ్ వామన్, జ్యోతి పాండే తదితరులు పాల్గొన్నారు.సందర్భంగా బీజేపీ కార్యకర్తలు విజయోత్సాహంతో నినాదాలు చేస్తూ, మహారాష్ట్రలో బీజేపీ విజయాన్ని ఘనంగా స్వాగతించారు.



# సకాలంలో ఇంటి పన్ను చెల్లించండి

### : పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికనర్సింహా రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23) : సకాలంలో ఇంటి పనులు చెల్లించి రిబేట్ ను పొందాలని మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికనర్సింహా రెడ్డి మేడ్చల్ ప్రజలకు పిలుపు నిచ్చారు. పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మర్రి దీపికనర్సింహా రెడ్డి మాట్లాడుతూ ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు, నూతన నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించడం, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ద్వారా పురపాలక సంఘం రెవెన్యూ పెంచాలని సూచించారు. ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభ దశలోనే పన్ను చెల్లిస్తే పన్ను చెల్లింపులో రిబేట్ పొందవచ్చని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పురపాలక సంఘం ప్రజలంతా ఇంటి పన్ను సకాలంలో చెల్లించడం ద్వార పెనాల్టీలకు గురి కాకుండా ఉంటారని తెలిపారు. ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. వ్యాపారస్తులందరు ట్రేడ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే జరిమానలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలకు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొడవ ఏంటని అడిగినందుకు వ్యక్తిపై కత్తితో దాడి

### ● రక్తపు మడుగులో ఉన్న విఠల్ గౌడ్‌ను 108లో ఆస్పత్రికి తరలింపు ● మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భరత్



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23) :వ్యక్తిపై హత్యాయత్నం జరిగిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామానికి చెందిన భరత్ ఓ ప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 11 గంటలకు తన విధులు ముగించుకొని తన స్నేహితులతో ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో మునీరాబాద్ చౌరస్తాలోని శివాజీ విగ్రహం సమీపంలో ఉన్న పాన్ షాప్ వద్ద తన స్నేహితుడు ఓంకార్‌తో అక్కడే ఉన్న భాను, ధనరాజ్, శ్రావణ్ అనే ముగ్గురు వ్యక్తులతో గొడవ పడ్డారు. దీంతో అడ్డుకోబోయిన భరత్ ను కూడా మొహంపై దాడి చేయడంతో భరత్ తన అన్న విఠల్ గౌడ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. సంఘటన స్థలం చేరుకున్న విఠల్ గౌడ్ ముగ్గురు వ్యక్తులకు గొడవ ఏమిటని తెలుసుకుంటు ఉండగా పక్కనే ఉన్న ధనరాజ్ తన ఇంట్లో నుండి కత్తిని తెచ్చి భరత్ అన్న విఠల్ గౌడ్ పై హత్యాయత్నం చేశాడని మేడ్చల్ పోలీసులకు భరత్ ఫిర్యాదు చేశారు. రక్తపు మడుగులో ఉన్న విఠల్ గౌడ్ ను 108 అంబులెన్స్ ద్వారా నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కీసరగుట్ట దేవస్థానానికి సంతోష్ గౌడ్ ఔదార్యానందం



కీసర,మేజర్ న్యూస్ నవంబర్, 23):కీసరగుట్ట దేవస్థానానికి బండ్లగూడ గ్రామానికి చెందిన సంతోష్ గౌడ్ దేవస్థానం అన్నదాన కార్యక్రమానికి ఉపయోగపడే వంట సామాగ్రిని విరాళంగా అందజేశారు.సంతోష్ గౌడ్ రెండు 50 కిలోల డేకిస్సు, రెండు 30 కిలోల గిన్నెలు, రెండు గ్యాస్ స్టవ్లు అందజేశారు, వీటి విలువ సుమారు 70,000 రూపాయలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నాగలింగం, ఈవో సుధాకర్ రెడ్డి, దాత సంతోష్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.సంతోష్ గౌడ్ యొక్క ఈ ఔదార్యాన్ని దేవస్థానం అధికారులు ప్రశంసించారు. అన్నదాన కార్యక్రమం మరింత విస్తృతంగా కొనసాగడానికి ఈ విరాళం ఉపయోగపడుతుందని తెలిపారు.

# రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాలి

### మున్సిపల్ కార్యాలయం వద్ద సత్యనారాయణ పురం కాలనీ వాసుల నిరసన.



మేడిపల్లి మేజర్ న్యూస్ నవంబర్ 23:రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాలని శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద సత్యనారాయణ పురం కాలనీ వాసులు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. నగర పరిధిలో ని 3వ డివిజన్ సత్యనారాయణ పురం కాలనీలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని ఐదేళ్లుగా తట్టెడు మట్టి కూడ పోయలేదని కాలనీ అధ్యక్షుడు వెల్లంకి శశిధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద అధికారుల నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ అక్కడ బైఠాయించారు. రెవెన్యూ అధికారి శ్రీనివాస్ అక్కడకు చేరుకోని కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో ధీరజ్ రెడ్డి శ్రీపతిరావు, మోహన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి. స్వామి, గోపాల్ రెడ్డి ముత్యం రెడ్డి, నర్సింగ్ రావు, పాపయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు కష్టాన్ని దరిచేరనివ్వం

## గత పాలనకు భిన్నంగా సేవలందిస్తాం : మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 23): నూతనంగా ఎంపికైన షాద్‌నగర్ మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల పక్షాన నిలబడి వారికి కష్టాన్ని దరిచేరనివ్వకుండా అండగా ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని, వారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. తమ మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ఎలాంటి మచ్చలేకుండా రైతు శ్రేయస్సుకు సేవచేస్తూ పాలన కొనసాగిస్తామన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ రైతులను మోసం చేస్తూ వచ్చిందన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని ఫోన్‌లకు మెసేజ్ పంపిన మోసగారి బీఆర్ఎస్ ప్రయత్నాలను తెలివిగా రైతులు తిప్పికొట్టారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. పార్టీకి సేవలందించిన నాయకులను గుర్తించి సమన్వయ కమిటీ నిర్ణయం మేరకు పాలకమండలి ఎంపిక జరిగిందని వారన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేదల కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ ప్రజాసేవలో తరిస్తున్నారని, వారి బాటలోనే తాము కూడా పాలన కొనసాగిస్తామన్నారు. గత పాలక వర్గాలు చేసిన దానికి భిన్నంగా నూతన మార్కెట్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఇరవై నాలుగు గంటలు రైతులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని తమకు ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు ముఖ్యమంత్రి, మంత్రులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని కేసులు ఎదురైనా 45 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశామన్నారు. తమ విధేయతను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా తన భార్య సులోచనను ఎంపిక చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 27న స్థానిక మార్కెట్ యార్డులో నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణారావుతో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొర్ర రవి, బాలశౌరి రెడ్డి, చాకలి నర్సింలు, జానంపేట సురేష్, వెంకట నర్సింహ్మా రెడ్డి, చిత్రగారి మల్లయ్య, పంది వెంకట్ రెడ్డి, లాహోటి భరత్, కక్కునూరి సందీప్ కుమార్, తౌడిశెట్టి నవీన్ కుమార్, నాయకులు పురుషోత్తం రెడ్డి, రఘు నాయక్, గంగన్నగూడెం దామోదర్ రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సుద్ధపల్లి గ్రామస్థులు

- సుద్ధపల్లికి చెందిన గ్యార నర్సింహ్మా (నందు) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం
- ఇంటిపెద్దను కోల్పోయిన కుటుంబీకులను పరామర్శించి రూ. **21**వేలు, **150** కిలోల బియ్యం అందజేసిన గ్రామస్థులు
- పేద కుటుంబానికి తోడ్పాటునిచ్చి మానవత్వం చాటిన సుద్ధపల్లి యువకులు, గ్రామస్థులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): కనిపెంచిన తల్లిదండ్రులనే పట్టించుకోని వారున్న ఈ రోజుల్లో అనుకోని విధంగా రోడ్డుప్రమాదంలో ఇంటిపెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటిన ఆ గ్రామస్థులు అందరికి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన గ్యార నర్సింహ్మా (నందు) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం చెందాడు. ఇంటిపెద్దను కోల్పోయిన ఆ నిరుపేద కుటుంబానికి అండగా తామున్నామంటూ గ్రామస్థులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తోచిన విధంగా ఆర్థిక సహాయంతో పాటు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. ఈ మేరకు మృతుడి కుటుంబీకులను పరామర్శించి గ్రామానికి చెందిన పందుల సత్తయ్య కుమారులైన పందుల మహేష్‌గౌడ్, సురేష్‌గౌడ్‌లు 10వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం గ్యార నర్సింహ్మా కుటుంబీకులకు అందజేశారు. అదేవిధంగా గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్ 5500 రూపాయలు, గ్రామానికి చెందిన న్యాయవాది ఉప్పు ప్రవీణ్‌కుమార్ 25 కిలోల బియ్యంతో పాటు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం, గ్రామ తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు తేరటిపల్లి గురునాథం 50కిలోల బియ్యం, మిడిదొడ్డి వెంకటయ్య 25కిలోల బియ్యం, కొల్కులపల్లి ఎల్లయ్య 1700 రూపాయల ఆర్థిక సహాయం, కొప్పుల సైదులుగౌడ్ వెయ్యి రూపాయలు, కొప్పుల శ్రీరాములుగౌడ్ వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం మృతుడి కుటుంబీకులకు అందజేసి అండగా తామున్నామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, మాజీ ఉపసర్పంచ్ తూముల మోహన్‌రావు, మాజీ ఉపసర్పంచ్ గ్యార యాదయ్య, గ్యార వెంకటయ్య, గ్రామ యువకులు, నాయకులు ఏర్పుల రామకృష్ణ., గ్యార. అంజయ్య, ముదిగొండ వెంకటయ్య, గ్యార ఆంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో షాద్‌నగర్ విద్యార్థి ఆత్మహత్య

## –యాజమాన్యం ఒత్తిడే కారణమంటున్న తల్లిదండ్రులు –కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 23): మంచి చదువులు చదివి తమ పిల్లలు ప్రయోజకులు కావాలని ఆశించి తల్లిదండ్రులు వారికి దూరంగా పిల్లలను హాస్టళ్లలో ఉంచి చదివిస్తున్నారు. కానీ కళాశాలల యాజమాన్యాలు ర్యాంకుల రొంపిలో పడి విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తేవడంతో వాటిని తట్టుకోలేని పసి మనసులు ఏంచేయాలో తెలియక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చెందిన తల్లిదండ్రులకు ఎదురైంది. పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాస్, మాధవి దంపతులకు ఇద్దరు సంతానం. అందులో మొదటివాడు కౌశిక్ రాఘవ (17), కుమార్తె క్లాసిక కాగా 10వ తరగతి వరకు కౌశిక్ రాఘవ తల్లిదండ్రుల వద్దే ఉంటూ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యనభ్యసించాడు. గతేడాది పదవ తరగతి పరీక్షల అనంతరం కౌశిక్ రాఘవను ఇంటర్ చదువుకై తల్లిదండ్రులు మియాపూర్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఎంపీసీ విభాగంలో చేర్పించారు. తమ కొడుకు పేరున్న కళాశాలలో చదివితే మంచి నాణ్యమైన విద్యను అభ్యసిస్తాడని భావించిన ఆ తల్లిదండ్రుల ఆశలు అడియాశలుగా మిగిలాయి. శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత తోటి విద్యార్థులతో కలిసి హాస్టల్ గదికి వచ్చిన రాఘవ తెల్లారేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చదువుమాట అటుంచితే కళాశాల యాజమాన్యం ఒత్తిడికి కౌశిక్ రాఘవ బలైపోయాడంటూ తల్లిదండ్రులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. తమ కుమారుడి విషయంలో ఏం జరిగిందో తమకు సమాచారం ఇవ్వకుండానే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారని, దీని వెనుక కళాశాల యాజమాన్యం ఏదో దాచిపెడుతున్నట్లు వారు అనుమానం వ్యక్తం చేశారు. యాజమాన్యం ఒత్తిడి కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని ఆరోపిస్తున్నారు. తమ కుమారుడి చావుకు కారణమైన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యార్థినీలకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): ఆమనగల్లు పట్టణంలోని బాలికల ప్రాథమికోన్నత పాఠశాల విద్యానీలకు శనివారం గ్రీన్ మేకర్స్ అసోసియేషన్ వారు స్టడీ మెటీరియల్ లో పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడలిలలో ఐదు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. అసోసియేషన్ 13 వ వార్షికోత్సవం ను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు పండ్లు, స్వీట్లు అందజేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తమ సంస్థ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల సౌకర్యాలు కల్పించడమే కాక విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులలో విలువలు, సేవాభావం వికసింప చేయడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు విజయభాస్కర్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సాయిబాబా, శ్రీకాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### లోక్ మంథన్ ఆహ్వానితులకు స్వాగతం పలికిన మద్ది రాజశేఖర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 23): హైదరాబాదు నగరంలోనీ శిల్పారామం లో జరిగే లోక మంథన్ కార్యక్రమానికి దేశ,విదేశాల నుంచి విచ్చేసిన ఆహ్వా నితులు ఆర్ఎస్ఎస్ ప్రముఖులకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో మహే శ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన బిజెపి జిల్లా సహకార ప్రతినిధి మద్ది రాజశేఖర్ వారికి తెలంగాణ ప్రజలు తరఫున ఘన స్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో ఎందరో ప్రముఖులు ఇతర ప్రముఖులు ఉన్నా రు.

### బిఆర్ఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్ ( నవంబర్ 23): 4వ డివిజన్ బి ఆర్ ఆర్ ఎంక్లేవ్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ పారిజాత రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ నాలుగో డివిజన్ స్థానిక కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి తో పాటు కలిసి బి ఆర్ ఆర్ ఎంక్లేవ్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రెడిమిక్స్ ప్లాంట్లను వెంటనే తొలగించాలి

గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 23) : ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రెడిమిక్స్ ప్లాంట్లను వెంటనే తొలగించాలని రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆర్ఎంసీ ప్లాంట్‌ను ఆర్డీసీ కంపెనీని నిలిపివేయాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నార్సింగి కోకాపేట్ ప్రాంతంలో ఈ రెడిమిక్స్ కారణంగా ప్రజలు ప్రమాదకర దుమ్ముధూళితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఎన్నికల ప్రచారంలో తన దృష్టికి ఈ సమస్య వచ్చిందని, తాను గతంలోనూ ఈ సమస్యపై మాట్లాడినట్లు వివరించారు. ప్రజలు ఇదే సమస్యతో నిత్యం ఇబ్బందులపాలవుతున్నట్లు తెలిపారు. ఇంత సమస్య స్థానికంగా విలయతాండవం చేస్తున్నా ఎమ్మెల్యేకు పట్టకపోవడం ఏంటని ప్రశ్నించారు. వాసవి అట్లాంటిస్ ఆర్డీసీ కాంక్రీట్ కంపెనీ వారి ప్లాంట్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. దీక్ష చేయడానికి బీజేపీ పార్టీ తరపున సిద్ధంగా ఉంటామన్నారు. ప్రభుత్వం వెంటనే రెడిమిక్స్ ప్లాంట్ లను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు అలసత్వానికి తావివ్వరాదు

★అధికారులకు సమీక్షా సమావేశంలో ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23):రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతున్న నేటి తరుణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అలసత్వానికి తావులేకుండ అధికారులంతా పనిచేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు సూచించారు. కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబీఏ గార్డెన్‌లో శనివారం కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాల వివిధ శాఖల అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, చేపట్టే సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, అధికారులు నిర్లక్ష్యం చేయకుండ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పంచాయితీ రాజ్ రోడ్ల విషయంపై సంబంధిత అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా రోడ్డు వేయాలంటే ముందుగా కంకర పరిచి వదిలేస్తున్నారని, అలాంటి రోడ్లపై ప్రజలు ప్రయాణం ఏలా చేస్తారని మండిపడ్డారు. ఇప్పటికే కంకర పర్చిన రోడ్లతో పాటు గోతులమయంగా మారిన వివిధ రహదారుల్లో ప్రయాణాలు సాగిస్తూ అనేక మంది ప్రమాదాల బారినపడ్డట్లు తన దృష్టికి వచ్చిందని, పని చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం టెండర్లు అయిన రోడ్లను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే సూచించారు. కడ్తాల్ నుంచి తలకొండపల్లి వెళ్లే రోడ్డుకు 1.5కిలోమీటర్లు ఫారెస్ట్ ఉండడంతో రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి, నా దృష్టికి తీసుకొచ్చి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారుల సమీక్షలో మండలాల వారిగా రైతుల రుణమాఫీ తదితర వాటిని ఎంపీ మల్లురవి అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఎంపీ మల్లురవి వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాల్లో రెవెన్యూ సమస్యలపై సమీక్షలో కోరగా ధరణి సమస్యలు కొన్ని పరిష్కారం కాగా మిగతా కొన్ని పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యాశాఖ సమీక్షలో ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చి దిద్దాలని ఎంపీ, ఎమ్మెల్యే వివరించారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం కంటే పదిహేను నిముషాలు ముందే పాఠశాలకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణ సక్రమంగా నిర్వహించడం లేదని ఎంపీ వైద్యులపై ఫైర్ అయ్యారు. ఆబ్కారీ శాఖ సమీక్షకు సీఐ హాజరు కాకపోవడంతో ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సూసింధర్ రావు, సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్ధార్ ముంతాజ్ బేగం, ఎంపిడిఓ సుజాత, మాడ్గుల ఎంఇఓ సర్ధార్‌నాయక్, కడ్తాల్ ఎంఇఓ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ్మ ముదిరాజ్, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు నరేష్ నాయక్, రమేష్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 26 మహా ధర్నాను జయప్రదం చేయండి : అంజయ్య




యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 23): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఆర్ధిక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య ప్రజలను కోరారు. కరపత్ర ప్రచారంలో భాగంగా శనివారం మాల్ గ్రామంలో పర్యటించిన వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ నాయకులు, మాల్ కూరగాయల మార్కెట్ కార్మికులను ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా అంజయ్య మాట్లాడుతూ... బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలూ రైతుల పాలిట శాపంగా మారుతున్నాయని అన్నారు. చెమటోర్చి పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక రైతు కంట కన్నీరే మిగులుతుందని ఆవేదన చెందారు. రైతే రాజు అని చెప్పుకునే ప్రభుత్వాలు రైతు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక వెలవిలాలడుతుంటే గిట్టుబాటు ధర ఇప్పించక చోద్యం చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ చేయడం కోసం కుట్ర చేస్తుందని, ఇప్పటికే కూరగాయల ధరలు, నిత్యవసరాలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మధ్యతరగతి జనాభా ఎక్కువ ఉన్న భారతదేశంలో ధరలు పెంచి వారి ఆర్ధిక పరిస్థితిని అగమ్యగోచరంగా చేస్తున్నారని తెలిపారు. 42 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్టులుగా మార్చి కార్మిక హక్కులను రూపుమాపే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. భారత రాజ్యాంగంలో చట్టాలను మార్చాలని, పేదల కోసం, దేశ ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రూపు మాపి, ఒకే వర్గ అభివృద్ధి కోసం పాటుపడ్డ మనువాద సిద్ధాంతాలను బీజేపీ ప్రభుత్వం దేశమంతా అమలుపరచాలని ఆలోచన చేస్తుందని ఆరోపించారు. నేడు కార్మిక చట్టాలు, రేపు ప్రజలకు అవసరమయ్యే అన్ని చట్టాలను అంతం చేసే ప్రయత్నం జరుగుతుందని, ప్రజలు కార్మికులు, కర్షకులు గమనించాలని, 26న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఎమ్మె ఐలయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కె జంగయ్య, సీనియర్ నాయకులు శీలం జంగారెడ్డి, బి ఇందిరమ్మ, జి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ మండల అధ్యక్షుడు శ్రీరాములు, రైతు సంఘం నాయకులు సత్యనారి, డి రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కనివిని ఎరుగని చారిత్రాత్మక విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 23): మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో కనివీని ఎరుగని చారిత్రాత్మక విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని బాలాపూర్ చౌరస్తాలో మహారాష్ట్ర ప్రజలు బిజెపికి ఘనవిజయం అందించిన ఈ విజయహోత్సవ కార్యక్రమాన్ని గాజుల మధు కోడేరు సోమేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సాహాలు జరుపుకున్నారు. బాణ సంచాలు కాల్చి స్వీట్లు తినిపించి ఘనంగా ఉత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ... మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ నీ అఖండ మెజార్టీతో విజయం సాధించిన మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన చేసిన మహారాష్ట్రలో అన్ని సీట్లులో ఓటేమి పాలైన డిసెంబర్లో ఒకటో తారీకు నుండి 5వ తారీఖు వరకు తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై యుద్ధం చేస్తాం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎండగట్టే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, కరుణానిధి, గౌరీ శంకర్, నాయకులు రామిడి మహేందర్ రెడ్డి,అనిల్ కుమార్,లత శ్రీ బాలరాజు, అనేకమంది బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కుట్ర

–ఆలయాలపై దాడిని సహించం –ఆదివాసీ గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 23): ఆలయాలపై జరుగుతున్న దాడులు కొన్ని అరాచక శక్తులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్రగా తాము భావిస్తున్నట్లు ఆదివాసీ గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు మండి పడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఫరూఖ్‌నగర్ బసవన్న ఆలయంలో జరిగిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. శివలింగాన్ని మాయం చేసి విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని కోరారు. హిందూ దేవాలయాలపై దాడులు జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి ఉండదని హెచ్చరించారు. ప్రజలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా, ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పోలీసులు వాస్తవంగా ఆలయంలో ఏం జరిగిందో విచారణ చేసి కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగులు స్వయం ఉపాధి శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

– ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు స్వయం ఉపాధి శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ 8 నుండి 10వ తరగతి వరకు ఉత్తీర్ణులైన వారు వివిధ రకాల శిక్షణకు అర్హులని ఆమె తెలిపారు. యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు ఆమె వివరించారు. యూనియన్ బ్యాంక్, స్వర్ణ భారతి ట్రస్ట్, జిఎంఆర్, వరలక్ష్మి ఫౌండేషన్, మల్లారెడ్డి గ్రూపు ఇన్సిట్యూషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫోటో అండ్ వీడియోగ్రఫీ, సెల్‌ఫోన్ రిపేరింగ్, పాడి పరిశ్రమ, వర్మి కంపోస్ట్, సీసీ కెమెరా టెక్నీషియన్, జ్యూట్ బ్యాగుల తయారీ, ఇమిటేషన్ జ్యువెలరీ, పచ్చళ్ళు కారం పొడులు, మసాలా దినుసుల తయారీ, కొవ్వొత్తుల తయారీ, పుట్టగొడుగుల పెంపకం, మేకల పెంపకం, టూవీలర్ టెక్నీషియన్, ఫోర్ వీలర్ బేసిక్ మెకానిజం డ్రైవింగ్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె వివరించారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు భోజనము, ఉచిత వసతి ఎలాంటి రుసుము లేకుండా అందించనున్నట్లు ఆమె తెలిపారు. శిక్షణకు 19 నుండి 45 సంవత్సరాలు లోపు గ్రామీణ ప్రాంతాల వారే అర్హులని,ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఆధార్ కార్డు రేషన్ కార్డుతో ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహన్నీ సందర్శించిన కమిషనర్ పి.సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 23): గుర్రంగూడ మైనార్టీ వసతి గృహం, నాదర్గుల్ సాంఘిక సంక్షేమ వసతిగృహాలను బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ పి. సరస్వతి శనివారం సందర్శించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా బడంగ్పేట్ నగరపాలక సంస్థ కమిషనర్ పలువురు అధికారులతో కలిసి గుర్రం గూడలోనున్న మైనార్టీ వసతిగృహం అదేవిధంగా నాదర్గుల్ సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించి పరిసరాలను మురుగుదొడ్లను స్థానపు గదులను శుభ్రం చేయించారు. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి వసతి గృహం నందు భోజనం చేశారు. అదేవిధంగా దావుత్ ఖాన్ గుడలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి తో కలిసి కమిషనర్ పి సరస్వతి సందర్శించారు. అక్కడ ఉన్న పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్పొరేషన్ సిబ్బంది, వసతి గృహాల సిబ్బంది, కార్పొరేషన్ కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారుతున్న పెద్ద పిల్లల దత్తత



- దత్తత ప్రక్రియను సరళతరం చేయాలి
- దత్తత విభాగంలో పనిచేయడం దేవుడిచ్చిన వరం
- భావనా సక్సేనా (ఐపీఎస్), అనితా రామచంద్రన్ (ఐఏఎస్)

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: పిల్లలను దత్తత తీసుకోవాలి అనుకున్నవారు పెద్ద పిల్లలను దత్తత తీసుకోవాలని, 95 శాతం మంది చిన్న పిల్లలను దత్తత తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని దీంతో పెద్ద పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని కారా సీఈవో అండ్ మెంబర్ సెక్రటరీ భావనా సక్సేనా (ఐపీఎస్), మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ (ఐఏఎస్) అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మే ఆడిటోరియంలో శనివారం జరిగిన ఇంటర్నేషనల్ అడాప్షన్ మంత్ సెలబ్రేషన్స్ (అడాప్షన్ ఆఫ్ ఓల్డ్ చిల్డ్రన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భావనా సక్సేనా, అనితా రామచంద్రన్ మాట్లాడుతూ పెద్ద పిల్లల దత్తత ప్రక్రియ విషయమై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. దత్తతకు లీగల్ ప్రాసెస్‌ను మాత్రమే అనుసరించాలని, ఈ దత్తత ప్రక్రియను సరళతరం చేయాటానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దత్తత విభాగంలో పనిచేయడం దేవుడిచ్చిన వరంలా భావించి అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని వారు సూచించారు.

**సమయానికంటే ముందే ప్రాసెస్ పూర్తి చేస్తున్నాం...**

సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ అథారిటీ వారు నిర్ణయించిన సమయానికంటే ముందుగానే అన్ని రకాల ప్రాసెస్ పూర్తి చేస్తున్నామని ఈ దత్తత ప్రక్రియను మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉందని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్ డైరెక్టర్ కాంతి వెస్లీ అన్నారు. పెద్ద పిల్లలు దత్తతకు వెళ్లేలాగా పిల్లలకు, ప్రజలకు తగిన కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉన్న పిల్లల సంఖ్య తగ్గించాలంటే అర్హత ఉన్న పిల్లలను దత్తతకు ఇచ్చేయాలని ఆమె సూచించారు.

**కారా చ ట్టాల్లో మార్పులు తీసుకు రావాలి....**

పిల్లలను దత్తత తీసుకోవాలంటే సుమారు మూడు సంవత్సరాలు అవుతుందని చాలామంది ఇబ్బంది పడుతున్నారని, ఇందుకోసం వారు ఇతర మార్గాలను వెతుకుతున్నారని, దీంతో దత్తత ప్రక్రియలో అక్రమాలు పెరిగిపోతున్నాయని పలువురు అధికారులు విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా హామా, కారా చట్టాల్లో మార్పులు తీసుకు రావాలని, అందరూ చిన్న పిల్లలనే దత్తత తీసుకోవటానికి ముందుకు వస్తున్నారు, దీంతో చాలామంది పెద్ద పిల్లలకు భవిష్యత్తు లేకుండా పోతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల పెద్ద పిల్లలను కూడా దత్తత తీసుకోవాలని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు అపర్ణ, అంజన్‌రావు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ మోతి తదితరులు తెలిపారు.

**విదేశాలకు దత్తతకు వెళ్లేవారికి వెంటనే పాస్‌పోర్ట్ అందేవిధంగా కృషి....**

విదేశాలకు దత్తతకు వెళ్తున్న వారికి వెంటనే పాస్ పోర్ట్ అందేవిధంగా ఎంబసీలో అవసరమైన డాక్యుమెంట్స్ అన్నీ వెంటనే ఇప్పించటానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని స్నేహజా జొన్నలగడ్డ (ఐఎఫ్ఎస్) అన్నారు. పెద్ద పిల్లలను కూడా దత్తత తీసుకోవాలని అప్పుడే వారి జీవితాల్లో వెలుగు నింపిన వారమవుతామని ఆమె కోరారు.

**పెద్ద పిల్లల దత్తతపై పోస్టర్ ఆవిష్కరణ...**

ఈ సందర్భంగా అడాప్షన్ ఆఫ్ ఓల్డర్ చిల్డ్రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను, హ్యాండ్ బుక్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీల చైర్ పర్సన్స్, జిల్లాల బాలల సంరక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ నామ్ సమాజ్ వారితో శ్రీరాములు అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 23):హైదరాబాద్ శిల్పారామంలో రెండు రోజులుగా జరుగుతున్నటువంటి లోక్ మంథన్ కార్యక్రమంలో భాగంగా దేశ నలుమూలల నుండి విచ్చేసిన విభిన్న ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు, కట్టుబొట్టు చాలా ఆకట్టుకుంటున్నాయనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. రామ్ నామ్ సమాజ్ వారితో కలిసి వారి యొక్క ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. రామ్ నామ్ సమాజ్ వారు తమ ఒళ్లంతా రామ నామం తో పచ్చబొట్టు వేయించుకోవడం తరతరాలుగా వస్తున్న సాంప్రదాయమని వారు తెలిపారని చెప్పారు. రామ్ నామ్ సమాజ్ వారు శ్రీరామచంద్రునికీ అపారమైన భక్తులని వీరు చతిస్గడ్ ప్రాంతంలో నివసిస్తారని మాంసాహారం మరియు మద్యపానం సేవించకుండా నిష్టగా ఉంటారని అన్నారు. వారితో కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రవినూతల శశిధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్, సంగ్ పరివార్ నాయకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఆమనగల్లు బస్టాండ్ లో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర సాంస్కృతిక సారథి టీం లీడర్ యాదయ్య ఆధ్వర్యంలో కళాజాత బృందం నిర్వహించిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై వారు ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నెల 19 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవం పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాకారులు మోహన్, రాజు, ఫ్రాన్సిస్, దుర్గ ప్రసాద్, యాదన్న, అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాపు, తెలగ, బలిజ, ఒంటరి సంఘం కార్తీక మాస వన బోజనాలు



- కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరు కావాలి
- స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని కాపు భవన్ ప్రాంగణంలో కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమం జరుగుతుందని కుల బాంధవులు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాన్ని జయప్రదం చేయాలని స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాలలో భాగంగా ఉదయం 10. 30 గంటల నుండి తులసి, ఉసిరి, గోమాత పూజలు, ఉదయం 11.00 గంటలకు తులసి చెట్టు దగ్గర దీపారధన, 11.30 గంటలకు సభా కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. మధ్యాహ్నం విందు కార్యక్రమం, 3.30 గంటల నుండి అల్పాహారం పిల్లలకు, మహిళలకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. స్థానిక బాల బాలికలచే సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని సంజయ్‌కుమార్ వివరించారు.

## చంద్రమౌనేష్ సంస్మరణలో 'భక్తిరంజని'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃసుస్వర సుగుణ కళాభారతి ,రవిమన్యు ఆర్ట్స్ నిర్వహణలో కళాభారతి సిటీకల్చరల్‌సెంటర్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో సినీసంగీత విభావరి జరిగింది.నిర్వాహకుడు రవిమన్యు తనయుడు కుందనం చంద్రమౌనేష్ ద్వితీయ వర్ధంతి ని పురస్కరించుకుని కార్తీక మాస భక్తిరంజని శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు.చిన్నారులు లవకుశ లోని పాటలను పాడి అబ్బురపరిచారు.ప్రధానగాయని రామలక్ష్మి ఆధ్వర్యంలో భక్తిపాటలను గాయనీ గాయకులు ఆలపించారు.మనోహర్ యాంకరింగ్ నిర్వహించారు.చంద్రమౌనేష్ వ్యక్తిత్వం, మంచి మనసును గాయనీగాయకులు కీర్తించారు. గుర్తుచేసుకున్నారు.

## కాప్రా డివిజన్‌లో పర్యటించిన కార్పోరేటర్ స్వర్ణరాజ్



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి శనివారం డివిజన్ లోని నిర్మల్ నగర్,సప్తగిరి కాలనీ,ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మల్ నగర్ కాలనీలోని మహిళా భవన్ లో నూతన బోరు డ్రిల్లింగ్ పనులను ఆయన ప్రారంభించారు. సప్తగిరి కాలనీలోని పార్క్ అభివృాఎద్ధి ,సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ కాలనీ వాసులతో సమావేశమై కాలనీలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ సమస్యను త్వరలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నగర్,సప్తగిరి కాలనీ,ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ కాలనీల ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి,సంతోష్ చారి,రిజ్వాన్ ఖాన్,సత్యనారాయణ,జిహెచ్ ఎంసి జవాన్ కృాఎష్ణ,శానిటేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

## గ్యార్వి ఉత్సవం లో చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబ సభ్యులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవం అని జుబ్లీహిల్స్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, రమేష్ యాదవ్, నవీన్ యాదవ్, వెంకట్ యాదవ్ పేర్కొన్నారు. గ్యార్వి ఉత్సవం లో భాగంగా కృాఎష్ణ కాంత్ పార్క్ సమీపం లో కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక గ్యార్వి ఉత్సవం అని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో,శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమం లో చిన్న శ్రీశైలం యాదవ్, రమేష్ యాదవ్, నవీన్ యాదవ్, వెంకట్ యాదవ్, రాజు, ప్రవీణ్ యాదవ్, సాయి యాదవ్, నరేష్ యాలాల, వసీం, జాఫర్, శ్రీకాంత్ యాదవ్, నర్సింగ్ యాదవ్, ఖలీద్, జాని, రహీం, దస్తగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎంపి, ఎమ్మెల్యేల సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన యాట గీత, వైస్ చైర్మన్‌గా నియమితులైన గూడూరు భాస్కర్‌రెడ్డిలకు శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబిఏ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎమ్‌సి చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్‌లను వారు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినంధించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, కడ్తాల్, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చదువుకోవాల్సిన వయసులో మద్యం

- ప్రేమ వ్యవహారాలకు బానిసవుతున్న వైనం
- పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న తల్లిదండ్రులు
- భయం లేకపోవడమే కారణం
- తల్లిదండ్రుల్లో మార్పు వస్తేనే



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23) : చదువుతో పాటు ఆట పాటలతో హాయిగా గడపాల్సిన బాల్యం పక్కదారి పడుతుంది. చదువుపై శ్రద్ధ పెట్టాల్సిన చిన్నారులు దావత్ల మోజులో పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వయసుతో సంబంధం లేకుండా మద్యానికి బానిసవుతున్నారు. సినిమాలు, మొబైల్ ఫోన్ మాయలో పడి పసి తనంలోనే ప్రేమ వ్యవహారాలు సాగిస్తున్నారు. చిన్న వయసులోనే స్నేహితులతో కలిసి విలాసవంతమైన విందులు చేసుకోవడం పిల్లల జీవితంలో భాగంగా మారింది నేటి చిన్నారులకు. తమ తమ పనులలో బిజీగా మారిన తల్లిదండ్రులు పిల్లల గురించి పట్టించుకోకపోవడంతో వారు పెడదారులు తొక్కుతున్నారు. తెలిసి తెలియని స్కూలు వయసులోనే విద్యార్థులు ప్రేమ వలలో చిక్కుకుంటున్నారు. ఆన్లైన్ క్లాసులు పుణ్యమా అని విద్యార్థులకు మొబైల్ ఫోన్లు కొనివ్వడంతో వారు చాటింగ్లు చేస్తూ బడి వయసులోనే ప్రేమ వలలో చిక్కి ఇంట్లో నుండి వెళ్లిపోయి పెళ్లి దాకా వెళ్తున్నారు. 15 ఏళ్ల లోపు వారు సైతం మద్యం, సిగరెట్లు తాగుతున్నారు. బర్డే పార్టీ పేరిట రోడ్లపై నానా హంగామా చేస్తున్నారు.

**భయం లేకపోవడమే కారణం...:**

గతంలో గురువులు, తల్లిదండ్రులు అంటే పిల్లలు భయపడేవారు. ప్రస్తుతం తల్లిదండ్రుల అతి గారాభంతో తల్లిదండ్రులంటే చిన్నారులకు భయం లేకుండా పోయింది. ఉపాధ్యాయులు విద్యార్థులను ఏమన్నా అంటే తల్లిదండ్రులు వెళ్లి గొడవ పెట్టుకునే పరిస్థితి ఉంది. దీంతో ఉపాధ్యాయులు సైతం మిన్నకుండి పోతున్నారు.

**తల్లిదండ్రుల్లో మార్పు వస్తేనే...:**

తల్లిదండ్రులు తమ పిల్లలకు ఫోన్లు, కళాశాలలకు, పాఠశాలలకు పంపితే సరిపోతుందని ద్విచక్ర వాహనంతో పాటు డబ్బులిచ్చి పంపాలని భావించడంతోనే విద్యార్థులు పక్కదారి పడుతున్నారు. తాము పడుతున్న కష్టాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు చూపించాల్సి ఉంది. పిల్లలు ఎటు పోతున్నారో తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలి. పిల్లల బాగోగులను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలి. విద్యార్థి ప్రవర్తనలో మార్పు కనిపిస్తే ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

# పది రూపాయల నోటు లేక పరేషాన్..!

- పది రూపాయల నోట్లకు గిరాకీ
- కనిపించని పది రూపాయల నాణేలు
- మార్కెట్లో తగ్గిన కరెన్సీ నోట్ల చలామణి
- ఏ వస్తువు కొన్నా ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 23) :మార్కెట్లో రూపాయి, పది నోటు కనిపించడం గగనంగా మారింది.. కిరాణా షాపునకు వెళ్లినా.. మందులు కొనాలన్నా.. చివరికి బస్సు, ఆటో ఎక్కినా సరే పది రూపాయల నోటు లేకపోవడంతో అటు ప్రజలు ఇటు వ్యాపారస్తులు నానా తంటాలు పడుతున్నారు. ఇది సామాన్యుడికి తీవ్రమైన సమస్యగా మారింది.. గత కొంతకాలంగా 10 రూపాయల నోట్లు మార్కెట్లో పెద్దగా రాకపోవడంతో చిల్లర సమస్య తలెత్తుతోంది. సాధారణ కొనుగోలుకు 1,2,5,10 రూపాయల నాణేలు గతంలో చాలా వరకు చలామణిలో ఉండేవి. కానీ ధరల పెరుగుదల కారణంగా 1,2,5 రూపాయల నాణేలు ఉన్నా... 5,10 రూపాయల నాణేల వినియోగం పెరిగింది. 20, 50, 100, 200, 500 రూపాయల నోట్లు అత్యధికంగా ఉండటంతో పది రూపాయల నోటు పెద్దగా కనబడడం లేదు. వీటి కొరత కారణంగా చిన్న వ్యాపారస్తులు, హెూటళ్లు, రెస్టారెంట్లు, జనరల్ దుకాణాలు, ఆర్టీసీ కండక్టర్లు, ఆటోడ్రైవర్లు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రూపాయి, పది నోటు మార్కెట్ లో అందుబాటులో లేక వ్యాపారస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు.

**ఏ వస్తువు కొన్న ఫోన్ పే, గూగుల్ పే:**

ప్రస్తుతం ఆన్లైన్ చెల్లింపులు పెరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆన్లైన్ చెల్లింపులకు అలవాటు పడ్డారు. ఏ దుకాణానికి వెళ్లినా.. ఏ వస్తువు కొనుగోలు చేయాలన్నా డిజిటల్ చెల్లింపులు అనే పరిస్థితి నెలకొంది. గతంలో ఏదైనా నిత్యావసర వస్తువులు కొనాలంటే చిల్లర నాణెలతో పాటు నోట్లు కూడా తీసుకొని వెళ్లేవారం. అంతే ప్రస్తుతం ఐదు రూపాయల వస్తువు కొనాలన్నా ఫోన్ పే, గూగుల్ పే చేస్తున్నా రు. ఐస్క్రీమ్ అమ్మిన వ్యక్తి, కొబ్బరి బొండం అమ్మే వ్యాపారస్తులు, కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు, మందుల దుకాణాలు, టిఫిన్ సెంటర్లు హెూటల్స్, స్టేషనరీ దుకాణాలు, బట్టలషాపులు, బంగారం, వెండి షాపులు ఇలా ఏ వస్తువు కొనాలన్నా చేతిలో నోట్లు లేకపోయినప్పటికీ ఫోన్లో డబ్బులు ఉంటే చాలు... వీధి వ్యాపారులు చిన్న దుకాణాల్లో చిన్నపాటి చెల్లింపులకు ఫోన్ పే, గూగుల్ పే వంటివి ప్రత్యేకంగా వాలెట్ రూపంలో సులభతర చెల్లింపులకు అనుమతిస్తున్నారు. దీంతో రూ.5, రూ.10 లావాదేవీలకు కూడా వినియోగదారులు నోట్లు ఇవ్వడం లేదు. క్రమంగా రూ. 10 నోటు బదలాయింపు జరగకపోవడం వల్ల వ్యాపారులు, వినియోగదారుల వద్ద అందుబాటులో లేకుండా పోయింది. మార్కెట్లో ప్రస్తుతం చిరిగిన రూ.10 నోట్లు దర్శనమిస్తుండటం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ ప్రజలందరూ ఫోన్ పే, గూగుల్ పే లకు బాగా అలవాటు పడ్డారు అన్నది నిజం.




**రూ. 10 నోటు ఎక్కడ ఆగిందో :**

రూ.10 నోటు మార్కెట్లో చలామణి తగ్గడంలో అసలు సమస్య ఎక్కడ ఉత్పన్నమైందో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు సైతం ఈ పరిస్థితిపై ఓ అంచనాకు రాలేకపోతున్నారు. వినియోగదారులు చిరు వ్యాపారుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి చేసినప్పుడు రూ.100 నోటు ఇస్తే వ్యాపారులు తిరిగి ఇవ్వాల్సిన చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో రూ.1, రూ.2 చెల్లింపులకు బదులుగా చాక్లెట్లు, బిస్కెట్లు వంటివి ఇచ్చేవారు. కానీ.. రూ.10 లకు ఏమి ఇవ్వాలని వ్యాపారులు ఆలోచనలో పడ్డారు. ఇస్తే వినియోగదారుడు ఎలా స్పందిస్తారనే ఆందోళన వారిలో నెలకొంది. భారీ మొత్తాల చెల్లింపులు విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. పెద్ద మొత్తంలో లావాదేవీలకు డిజిటల్ చెల్లింపులు జరిగితే వినియోగదారులు, వ్యాపారులు, పనులు పరిధిలోకి వస్తామని ఆందోళన చెందుతూ ఉండడమే ఈ పరిస్థితికి కారణం. చిన్న మొత్తాల చెల్లింపుల కారణంగా కొన్నిసార్లు యూపీఐ సర్వర్లపై భారంపడి పనిచేయని పరిస్థితి నెలకొంటుందని వ్యాపారులు చెబుతున్నారు.



## పీర్జాదిగూడలో రోడ్ల మరమ్మత్తులు ప్రారంభం



మేడిపల్లి మేజర్ న్యూస్ నవంబర్ 23: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ గత కొంతకాలంగా పూర్తిగా కీలకమైన ప్రధాన రోడ్లు ధ్వంస మై గుంతలమయంగా మారాయి. పీర్జాదిగూడ రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సిన పరిస్థితులు తయారయ్యాయి. ప్రజల నుంచి పలు ఫిర్యాదులు రావడంతో ఎట్టకేలకు అధికారులు రొడ్ల మరమ్మత్తుల పనులు శనివారం ప్రారంభించారు. నగర పరిధిలోని పలు ప్రాంతాలలో ధ్వంసమైన రోడ్లను గుర్తించిన అధికారులు చర్యలు చేపట్టారు. మేడిపల్లి - పర్వతాపూర్ ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు 2.3,15వ డివిజన్లలో ప్రారంభించారు. మేడిపల్లి గ్రీన్లాండ్ కాలనీ వద్ద చేపట్టిన ప్యాచ్ వర్కుల పనులను కార్పొరేటర్ సుభాష్ నాయక్, బండారి మజుల రవీందర్ లు పరిశీలించారు. పై నుంచి వస్తున్న మురుగు వీటితో బిటీ రోడ్డు దెబ్బతింటుందని, సిసి ప్యాచ్ వర్క్ పనులుతో శాశ్వత పరిష్కరం లభిస్తుందని వారు పేర్కొన్నారు.

## నైబర్‌హుడ్ సెంటర్ ద్వారా ఫిజియోథెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్ సేవలు : డిఆర్డీఏ సాంబశివరావు

### ఒడిశా ఎస్ఐఆర్‌డీ సిబ్బంది మేడ్చల్ నైబర్‌హుడ్ సెంటర్ సందర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 23):మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను శనివారం ఒడిశా రాష్ట్రానికి చెందిన ఎస్ఐఆర్‌డీ (స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్) సిబ్బంది ఎదులాబాద్ నైబర్‌హుడ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశి వరావు మాట్లాడుతూ, మహిళ సాధికారతను పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి వాటిని విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు నైబర్‌హుడ్ సెంటర్ ద్వారా ఫిజియోథెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం 35 మంది దివ్యాంగ చిన్నారులు ఈ కేంద్రంలో శిక్షణ పొందుతున్నారు. సేర్ప్ తెలంగాణా సహకారంతో ఈ సేవలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఒడిశా అధికారుల సందర్శనలో ప్రమోద్ కుమార్ దావా, సౌం నాథ్ సాహు, జ్యోతి జెడీపీటీసీ, సరస్వతి, ఆప్ మిశ్రా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సిబ్బందిలో డీపీయం, ఏపీయం, సీసీలు పాల్గొన్నారు.

## పర్యాటకులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించేందుకు అనంతగిరి అర్బన్ పార్కు అభివృద్ధి

శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అటవీశాఖ జోనల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీష్ లతో కలిసి స్పీకర్ ప్రారంభించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సభా పతి మాట్లాడుతూ... అనంతగిరి అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిది ద్దేందుకు 300 కోట్లతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నా రు. దీనిలో భాగంగా 200 ఎకరాల్లో అనంతగిరి అర్బన్ పార్కును ఏర్పాటు చేయ డం జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యాటక ప్రాంతాన్ని ఏర్పాటు చేయడ ంతో నిరుద్యోగ యువతతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకా శాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ లు ఉండే విధంగా చెక్ డ్యాముల నిర్మాణాలు, మరమ్మత్తుల పనులు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో పాటు వికా రాబాద్ పరిసర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందతాయని అని అన్నారు.